# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 | సంచిక : 283 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శనివారం | 01 జూన్ 2024 | పేజీలు : 12 | వెల: 2/-



DOWNLOAD APP

విశ్వంవాయిస్ మొబైల్ యాప్

ముఖ్య విశేషాలు:

* దేశంలోని 26 ప్రముఖ పట్టణాల వార్తా విశేషాలు
* జ్యోతిష్య సంబంధ వివరాలు మరియు షాపింగ్
* బ్రేకింగ్ న్యూస్ అలర్ట్
* వార్తలు, బిజినెస్, సినిమాలు, క్రీడలు, లైఫ్ స్టైల్,
* ఇ-మెయిల్ , ట్విట్టర్, ఫేస్ బుక్ ద్వారా షేర్ చేసుకునే సౌకర్యం

DOWNLOAD

www.viswamvoice.com/download




## దేశంలో నేడు చివరి దశ పోలింగ్...

## అన్ని ఏర్పాట్లు పూర్తి

**భారత్ లో ఈసారి ఏడు దశల్లో సార్వత్రిక ఎన్నికలు**

**ఇప్పటివరకు ఆరు దశల పోలింగ్ పూర్తి**

**జూన్ 1న ఏడో దశ పోలింగ్**

**57 లోక్ సభ స్థానాలకు ఎన్నికలు**

దేశంలో రేపు (జూన్ 1) చివరిదైన ఏడో దశ పోలింగ్ జరగనుంది. ఈ చివరి దశలో 7 రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతం పరిధిలోని 57 లోక్ సభ స్థానాలతో పాటు,

వివరాలు 2లో..



## రాజకీయాల్లో.. ఊహించని ట్విస్ట్

### సీఎం జగన్‌తో టచ్‌లోకి కూటమి నేతలు

దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల ఫలితాలతో పాటు ఏపీ ఎలక్షన్ రిజల్ట్స్ జూన్ 4న వెలువడనున్నాయి. నేతల జాతకాలు ఈవీఎంలలో నిక్షిప్తం అయ్యాయి. ఎన్నికల్లో గెలిచేది ఎవరు..? ఓడేది ఎవరు..? అని ప్రజలు ఆస్తకిగా ఎదురు చూస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే వైసీపీ మళ్లీ అధికారంలోకి వస్తుందా..? కూటమి ప్రభుత్వం ఏర్పడుతుందా..? అని ఇంట్రెస్టింగ్‌గా మారింది. గతంలో కంటే ఎక్కువగా పోలింగ్ శాతం నమోదు కావడంతో గెలుపు అంచనా వేయడం కష్టంగా మారిందని నిపుణులు అంటున్నారు.

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :**

అటు గెలుపుపై ప్రధాన పార్టీల నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. వైసీపీకి అధికారంలోకి వస్తుందని.. ఆ పార్టీకి అత్యధిక ఎంపీ సీట్లు దక్కుతాయంటూ కొన్ని సర్వేలు.. కాదు కూటమిదే హవా అంటూ మరికొన్ని సర్వేలు వెలువడుతుండటంతో ఎవరి అంచనాలు నిజమవుతాయని.. ఎవరి లెక్కలు తప్పుతాయని రాష్ట్రంలో ఏ ఇద్దరు కలిసినా చర్చించుకుంటున్నారు. ఈ సారి బీజేపీ, టీడీపీ, జనసేనతో జతకట్టడంతో కేంద్రంలోని ఇండియా కూటమి నేతలు జగన్ వైపు మొగ్గుతున్నట్లు చెబుతున్నారు. ఈ సారి వైసీపీ ఎంపీ స్థానాలు ఎక్కువగా

వివరాలు 2లో..





## ఆ ముగ్గురు అధికారులపై వెంటనే నిర్ణయం తీసుకోండి

**గుంటూరు రేంజి ఐజీ త్రిపాఠీ, ఎస్పీ మలికా గార్గ్,**

**కారంపూడి ఇన్‌స్పెక్టర్‌పై తీవ్రమైన ఆరోపణలున్నాయి**


**నాపై పెట్టిన కేసుల దర్యాప్తు నుంచి వారిని దూరంగా ఉంచాలి..**

**హైకోర్టులో పిన్నెల్లి పిటిషన్**

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :**

మాచర్ల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో అధికార విధుల నుంచి గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ట్ త్రిపాఠీ, ఎస్పీ మలికా గార్గ్, కారెంపూడి ఇన్‌స్పెక్టర్ నారాయణ స్వామిని దూరంగా ఉంచేలా ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని కోరుతూ మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సమర్పించిన వినతిపత్రంపై రేపటికల్లా (శుక్రవారంలోగా) నిర్ణయం తీసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని, డీజీపీని హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు న్యాయమూర్తులు జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి, జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.
ఈ పోలీసు అధికారులపై తీవ్రమైన ఆరోపణలు ఉన్నందున, పిన్నెల్లి

వివరాలు 2లో..




## గత ఆర్థిక సంవత్సరంలో అంచనాలను మించిన భారత జీడీపీ...

**8.2 శాతంగా నమోదు**

**ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనూ ఇదే జోరు**

**కొనసాగుతుందంటున్న ఆర్థిక నిపుణులు**

**జనవరి-మార్చి త్రైమాసికానికి 7.8 శాతంగా నమోదైన**

**జీడీపీ 5.63 శాతంగా నమోదైన ద్రవ్యలోటు**

వివరాలు 2లో..

## జూన్ 5 లోపు ఏపీలో రుతుపవనాలు ప్రవేశించే అవకాశం: ఐఎండీ

**రెండ్రోజుల ముందే కేరళను తాకిన నైరుతి రుతుపవనాలు**

**రుతుపవనాల ఆగమనానికి ముందు అధిక ఉష్ణోగ్రతలు ఉంటాయన్న ఐఎండీ**

**ఏపీలో మరో రెండ్రోజుల పాటు అధిక ఉష్ణోగ్రతలు తప్పవని వెల్లడి**

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :**

రెండ్రోజుల ముందే కేరళ తీరాన్ని తాకిన నైరుతి రుతుపవనాలు ముందుకు కదిలేందుకు అనుకూల పరిస్థితులు ఉన్నాయని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) వెల్లడించింది. ఏపీలో ప్రస్తుతం అత్యధిక వేడిమి నెలకొందని, రుతుపవనాల ఆగమనానికి ముందు ఉష్ణోగ్రతల్లో పెరుగుదల సహజమేనని ఐఎండీ వివరించింది. మరో రెండు మూడు రోజుల పాటు ఏపీలో అత్యధిక ఉష్ణోగ్రతలు కొనసాగుతాయని పేర్కొంది. జూన్ 5 లోపు రాష్ట్రంలోకి



వివరాలు 2లో..


## బర్డ్‌ఫ్లూపై రాష్ట్రాలకు కేంద్రం అలర్ట్

**రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు కేంద్రం అలర్ట్**

**పౌల్ట్రీలు, ఇతర పక్షుల అసాధారణ మరణలపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశం**

**ఏవియన్ ఇన్‌ఫ్లుయెంజా మానవులకూ సోకే ఆస్కారం ఉందని హెచ్చరిక**

ఏవియన్ ఇన్‌ఫ్లుయెంజా లేదా బర్డ్ ఫ్లూ (%ఎ5చీ%1)పై కేంద్ర ప్రభుత్వం అప్రమత్తం చేసింది. ఈ ఏడాది ఇప్పటి వరకు నాలుగు రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ లక్షణాలను గుర్తించింది. ఏపీలోని నెల్లూరు, మహారాష్ట్రలోని నాగపూర్, కేరళలోని అలప్పుజ, కొట్టాయం, ఝార?ండ్‌లోని రాంచీలలో దాని వ్యాప్తిని గుర్తించినట్లు కేంద్రం తెలిపింది. ఈ నేపథ్యంలో పౌల్ట్రీలు, ఇతర పక్షులకు సంబంధించి అసాధారణ మరణాలు సంభవించడంపై అప్రమత్తంగా ఉండాలని, ఆ విషయాన్ని వెంటనే పశుసంవర్ధక శాఖకు తెలియజేయాలని అన్ని రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు కేంద్రం సూచించింది. అత్యంత వేగంగా వ్యాప్తి చెందే ఏవియన్ ఇన్‌ఫ్లుయెంజా మానవులకూ సోకే ఆస్కారం ఉందని హెచ్చరించింది. ఈ వ్యాధి సంక్రమణను నిరోధించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడం అవసరమని పేర్కొంటూ మే 25న ఎన్సీడీసీ, కేంద్ర పశుసంవర్ధక శాఖలు కలిసి సంయుక్తంగా జారీ చేసిన ప్రకటనలో



వివరాలు 2లో..



## రాజ్ భవన్‌కు వెళ్లి గవర్నర్‌కు వినతిపత్రం అందజేసిన పురందేశ్వరి

**గవర్నర్ అబ్దుల్ నజీర్ ను కలిసిన ఏపీ బీజేపీ నేతలు**

**సీఎస్ ద్వారా ఏపీ అప్పులు, ఇతర వివరాలు బహిర్గతం చేయించాలని విజ్ఞప్తి**

**గవర్నర్ ను కలిసిన వారిలో యామినీ శర్మ, కాపు రామచంద్రారెడ్డి తదితరులు**

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :**

ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి నేడు విజయవాడలో రాజ్ భవన్‌కు వెళ్లి గవర్నర్ అబ్దుల్ నజీర్ ను కలిశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై వివరాలు ప్రకటించాలని

వివరాలు 2లో..

## రేపటి ఎగ్జిట్ పోల్స్‌పై ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు

**రేపు సాయంత్రం 6.30 గంటల తర్వాతే ఎగ్జిట్ పోల్స్ విడుదల చేయాలన్న ఈసీ**

**ప్రజాప్రాతినిధ్య చట్టం సెక్షన్ 126ఏ(1) ప్రకారం**

**నిబంధనలు పాటించాలని స్పష్టీకరణ**

**లోక్ సభ ఎన్నికలతో పాటు ఒడిశా, ఏపీ అసెంబ్లీ ఎన్నికలు,**

**25 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు**

రేపు లోక్ సభ ఎన్నికల తుది దశ పోలింగ్ జరగనుంది. ఆ తర్వాత రానున్న ఎగ్జిట్ పోల్స్‌పై కేంద్ర ఎన్నికల సంఘం శుక్రవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. రేపు సాయంత్రం నిర్ణీత సమయం కంటే ముందు ఫలితాలను ఇవ్వకూడదని ఈసీ ఆదేశాలు జారీ చేసింది. రేపు సాయంత్రం 6.30 గంటల తర్వాతే ఎగ్జిట్ పోల్స్ విడుదల చేయాలని తెలిపింది. ప్రజాప్రాతినిధ్య చట్టం సెక్షన్ 126ఏ(1) ప్రకారం నిబంధనలు పాటించాలని పేర్కొంది. లోక్ సభ ఎన్నికలతో పాటు ఒడిశా, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు, అలాగే దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాలలోని 25 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు జరిగాయి. రేపటి వరకు ఎగ్జిట్ పోల్ ఫలితాలను ఈసీ బ్యాన్ చేసింది. పూర్తిస్థాయిలో పోలింగ్ ముగిసిన తర్వాతే అంచనాలు వెల్లడించాలని పేర్కొంది.




## కౌంటింగ్ కు ముందే టీడీపీ అభ్యర్థులు తమ నియోజకవర్గాలకు చేరుకోవాలి

**టీడీపీ అధినేత చంద్రబాబు**

**చంద్రబాబును కలిసిన చినరాజప్ప, అఖిలప్రియ తదితరులు**

**పార్టీ శ్రేణులకు చంద్రబాబు దిశానిర్దేశం**

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :**

ఏపీ టీడీపీ నేతలు ఇవాళ హైదరాబాదులో తమ పార్టీ అధినేత చంద్రబాబును కలిశారు. చినరాజప్ప, అఖిలప్రియ, ప్రభాకర్ చౌదరి, నాగుల్ మీరా, రామాంజనేయులు తదితరులు చంద్రబాబు నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా చంద్రబాబు వారితో పలు అంశాలపై చర్చించారు. పోలింగ్ ట్రెండ్, జూన్ 4న కౌంటింగ్ నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. ఫలితాల సందర్భంగా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకునే అవకాశం ఉందని, కౌంటింగ్ కు ముందే టీడీపీ అభ్యర్థులందరూ తమ



వివరాలు 2లో..

# ఎడిటర్ వాయిస్

## నిప్పుతో చెలగాటమాడుతున్న పశ్చిమ దేశాలు!

దక్షిణ చైనా సముద్రం, తైవాన్ ప్రాంతంలో ఉద్రిక్తతలు%ౌ% తామిచ్చిన ఆయుధాలతో రష్యాపై దాడులకు దిగాలని పశ్చిమదేశాలు ఉక్రెయిన్‌ను ఉసిగొల్పుతున్న తీరు%ౌ% అంతర్జాతీయ కోర్టు, ఐక్యరాజ్యసమితి, ప్రపంచ దేశాలు ఎన్ని ఖండనలు చేసినా గాజా ప్రాంతంలో కొనసాగుతున్న ఇజ్రాయిల్ ఊచకోత. ఇలా వర్తమాన ప్రపంచ పరిణామాల అన్నింటి వెనుక సామ్రాజ్యవాద దేశాలు, వాటి ఆశ్రిత రాజ్యాలు ప్రత్యేకించి అమెరికా హస్తం స్పష్టంగా కనిపిస్తోంది. తైవాన్‌కు ఆయుధాలు సరఫరా చేస్తున్న లాక్‌హీడ్ మార్టిన్, రేతియాన్, జనరల్ డైనమిక్స్ వంటి పన్నెండు అమెరికా కంపెనీలు, వాటిలో పని చేస్తున్న పది మంది సీనియర్ అధికారుల మీద బుధవారం నాడు చైనా ఆంక్షలు విధించింది. అంతకు ముందు రష్యాతో లావాదేవీలు జరుపుతున్న పన్నెండుకు పైగా చైనా కంపెనీలపై అమెరికా విధించిన ఆంక్షలకు ఇది చెంపదెబ్బ అని కూడా చెబుతున్నారు. తైవాన్ తమ అంతర్భాగమని, దానికి నిరంతరం ఆయుధాలు అందచేయటాన్ని తాము సహించేది లేదని పదే పదే చేస్తున్న ప్రకటనలను తమ ప్రభుత్వ దన్ను చూసుకొని అమెరికా ఆయుధ కంపెనీలు ఖాతరు చేయటం లేదు. ఒక వైపు ఒకే చైనా అంటూ కబుర్లు చెబుతూనే బలవంతంగా కూడదంటూ మరోవైపు తైవాన్‌లో అధికారంలో ఉన్న విలీన వ్యతిరేక శక్తులకు పశ్చిమదేశాలు మద్దతు ఇవ్వటమేగాక ఆధునిక ఆయుధాలను అందిస్తూ తిరుగుబాటును రెచ్చగొడుతున్నాయి.

ప్రపంచ దేశాల ఆగ్రహం, స్వదేశంలో విద్యార్థుల వ్యతిరేకతను గమనించిన బైడెన్ సర్కార్ ఇజ్రాయిల్‌కు ఆయుధాల సరఫరాను తాత్కాలికంగా నిలిపివేసినట్లు ప్రకటించినప్పటికీ అవసరమైన ఆయుధాలను తరలిస్తున్నది. మరోవైపు గాజాలో జరుపుతున్న మారణకాండను సమర్థిస్తున్నది. ప్రపంచ కోర్టు ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు, తదితరుల అరెస్టును కోరగానే అమెరికా పార్లమెంటు సభ్యులు దాన్ని అనుమతిస్తే తదుపరి అరెస్టులు తమ నేతలవే ఉంటాయంటూ కోర్టు న్యాయమూర్తులను ప్రభావితం చేసేందుకు బెదిరించేందుకు పూనుకున్నారు. నిజానికి నెతన్యాహుతో పాటు అతనికి మద్దతు ఇస్తున్న దేశాల నేతల మీద విచారణ జరిపి వేలాది మంది ప్రాణాలు తీసినందుకు, గాజాను సర్వనాశనం చేసినందుకు శిక్షలు విధించాల్సిందే. గతేడాది అక్టోబరు ఏడు నుంచి జరుపుతున్న దాడులకు తోడ్పడేందుకు సముద్ర మార్గంలో పంపితే ఆలశ్యం కావచ్చు గనుక భారీ రవాణా విమానాల ద్వారా ఇజ్రాయిల్‌కు ఆయుధాలను తరలించటం గురించి పెంటగన్ ఆలోచించిన సంగతి తెలిసిందే. నిజానికి గాజాలో జనాన్ని పూర్తిగా చంపివేసేందుకు, ఆ ప్రాంతాన్ని నివాసరహితంగా మార్చేందుకు ఇజ్రాయిల్ దగ్గర ఆయుధాలు గుట్టలు పడి ఉన్నాయి. కొత్తగా ఇస్తామని అమెరికా చెప్పటం ఆ మారణకాండను వ్యతిరేకించే దేశాలను బెదిరించేందుకు తప్ప మరొకటి కాదు. 1960 దశకం నుంచి ఇప్పటి వరకు అమెరికా ఇచ్చిన ఆయుధాల విలువే 123 బిలియన్ డాలర్లని, ఇజ్రాయిల్ ఆయుధ దిగుమతుల్లో అమెరికా నుంచి 69 శాతం ఉన్నట్లు తేలింది. వాటన్నింటినీ గాజాలో హమాస్ సాయుధులను ఏరివేసే పేరుతో సామాన్య జనం మీద ప్రయోగిస్తున్నారు.

2023లో వివిధ దేశాలకు అమెరికా విక్రయించిన ఆయుధాల విలువ రికార్డు స్థాయిలో 238 బిలియన్ డాలర్లకు చేరింది. రెండవ స్థానంలో పదకొండు శాతం చొప్పున రష్యా, ఫ్రాన్సు రెండవ స్థానంలో ఉన్నాయి. ఉక్రెయిన్‌ను తొత్తు దేశంగా మార్చుకొని తమ గుమ్మం ముందు ఆయుధ కుంపటి పెట్టాలన్న నాటో కూటమి ఎత్తుగడలను గ్రహించిన రష్యా సైనిక చర్య జరుపుతున్నది. రెండు సంవత్సరాలు గడిచినా ఫలితం లేకపోవటంతో తాము అందచేసిన దీర్ఘ శ్రేణి క్షిపణులతో రష్యాపై దాడులకు దిగాలని తాజాగా ఫ్రాన్స్ నేత మక్రాన్, నాటో ప్రధాన కార్యదర్శి స్టోల్టెన్‌బర్గ్ బహిరంగంగా ప్రకటించి అక్కడి సంక్షోభాన్ని మరో మలుపు తిప్పేందుకు పూనుకున్నారు. ఎప్పటి నుంచో తమను అనుమతించాలని జెలెన్‌స్కీ కోరుతున్నాడు. తామిచ్చిన ఆయుధాలను ఎలా ప్రయోగించాలో అమెరికా, ఇతర దేశాల మిలిటరీ నిపుణులు ఉక్రెయిన్‌కు శిక్షణ ఇస్తున్నది బహిరంగ రహస్యమే. ఇది నిప్పుతో చెలగాటమని వ్లదిమిర్ పుతిన్ స్పందించాడు. పశ్చిమ దేశాలు ఇచ్చిన ఆయుధాలను ఉక్రెయిన్ మిలిటరీ ప్రయోగించినప్పటికీ నాటో దేశాలు తమ మీద జరిపిన ప్రత్యక్షదాడిగా పరిగణించి ప్రతి చర్యలు తీసుకుంటామని గతంలోనే ప్రకటించాడు. అదే జరిగితే ప్రపంచంలో అనూహ్య పరిణామాలు, పర్యవసానాలకు తెరలేస్తుంది.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

## ఎట్టకేలకు గౌరవంగా... ఉద్యోగ విరమణ చేసిన ఏబీ వెంకటేశ్వరరావు

**ఈ ఉదయమే ప్రింటింగ్ అండ్ స్టేషనరీ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన ఏబీవీ... సాయంత్రానికి రిటైర్మెంట్**

**శుభాకాంక్షలు తెలిపిన ద్వారకా తిరుమలరావు, టీడీపీ నేతలు**

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :**

సుదీర్ఘ న్యాయపోరాటం చేసి ఎట్టకేలకు పోస్టింగ్ అందుకున్న ఏపీ సీనియర్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు ఈ సాయంత్రం ఉద్యోగ విరమణ చేశారు. క్యాట్ ఉత్తర్వులను సమర్థిస్తూ, ఏపీ హైకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో... ఏపీ ప్రభుత్వం ఏబీ వెంకటేశ్వరరావుకు పోస్టింగ్ ఇస్తుందా, లేదా? అనే ఉత్కంఠ ఈ ఉదయం వరకు కొనసాగింది. ఎందుకంటే, ఏబీ వెంకటేశ్వరావు ఇవాళ (మే 31) పదవీ విరమణ చేయాల్సి ఉంది. అయితే, ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రింటింగ్ అండ్ స్టేషనరీ కమిషనర్ గా పోస్టింగ్ ఇవ్వడంతో ఉత్కంఠకు తెరపడింది. ఈ ఉదయం విజయవాడలోని ముత్యాలంపాడు గవర్నమెంట్ ప్రెస్ లో ఏబీ వెంకటేశ్వరరావు కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించారు. సాయంత్రానికి అదే హోదాలో గౌరవప్రదంగా ఉద్యోగ విరమణ చేశారు. పదవీ విరమణ చేసిన ఏబీ వెంకటేశ్వరరావుకు ఏపీఎస్ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు, టీడీపీ నేతలు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. కాగా, ఐపీఎస్ అధికారి అయిన ఏబీ వెంకటేశ్వరరావు సీనియారిటీ పరంగా ప్రస్తుతం పోలీస్ శాఖలో డీజీ ర్యాంకులో ఉన్నారు. గతంలో ఇంటెలిజన్స్ చీఫ్ గా ఉన్న ఆయన పరికరాల కొనుగోళ్లలో అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలు వచ్చాయి. దాంతో వైసీపీ సర్కారు ఆయనపై రెండు పర్యాయాలు సస్పెన్షన్ విధించింది. ఈ క్రమంలో ఏబీ పట్టువిడవకుండా న్యాయపోరాటం సాగించారు. ఆయన న్యాయపోరాటం ఫలించి.. క్యాట్ ఉత్తర్వులపై తాము జోక్యం చేసుకోబోమని ఏపీ హైకోర్టు స్పష్టం చేయడంతో... ప్రభుత్వం ఆయనకు పోస్టింగ్ ఇవ్వక తప్పలేదు.



## 48.2 డిగ్రీల ఉష్ణోగ్రత..

### 2 గంటల్లో 16 మంది మృతి



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :**

నవతెలంగాణ - హైదరాబాద్: తీవ్ర ఉష్ణోగ్రతలకు తాళలేక ఉత్తరాది ప్రజలు పిట్టల్లా రాలిపోతున్నారు. బిహార్‌లోని ఔరంగాబాద్లో బుధవారం 48.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవగా, వేడి సంబంధ సమస్యలతో జిల్లా ఆస్పత్రిలో 2 గంటల వ్యవధిలో 16 మంది మరణించారు. గత 24 గంటల వ్యవధిలో వడగాలులకు మరో 19 మంది చనిపోయారు. ఎండలకు ఢిల్లీలో ఓ వ్యక్తికి అసాధారణ స్థాయిలో 108 డిగ్రీల సెల్సియన్ జ్వరం వచ్చింది. కిడ్నీలు, కాలేయం విఫలమై అతను చనిపోయారు.

## గత ఆర్థిక సంవత్సరంలో అంచనాలను మించిన భారత జీడీపీ...

2023-24 ఆర్థిక సంవత్సరం జనవరి-మార్చి త్రైమాసికంలో అంచనాలను మించి జీడీపీ 7.8 శాతం నమోదైంది. తయారీ రంగంలో బలమైన వృద్ధి కనిపించింది. పూర్తి ఆర్థిక సంవత్సరానికి (%ఖీ%24) గానూ దలాల్ స్ట్రీట్ అంచనాలను అధిగమిస్తూ, జీడీపీ 8.2 శాతానికి పెరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనూ ఇదే జోరు కొనసాగుతుందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. శుక్రవారం ఎన్ఎస్ఓ విడుదల చేసిన డేటా ప్రకారం, రంగాల వారీగా విశ్లేషిస్తే రియల్ గ్రాస్ వ్యాల్యూ 2022-23 ఆర్థిక సంవత్సరంలోని 6.7 శాతంతో పోలిస్తే 2023-24 ఆర్థిక సంవత్సరంలో 7.2 శాతానికి పెరిగింది. ఈ వృద్ధి భారత ఆర్థిక వ్యవస్థను 3.5 ట్రిలియన్ డాలర్ల వైపు నడిపించింది. రానున్న కొన్నేళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ 5 ట్రిలియన్ డాలర్లకు చేరుకోవడానికి ఇది ఉపకరిస్తుందని భావిస్తున్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో జనవరి-మార్చి త్రైమాసికంలో దేశ జీడీపీ 6.2 శాతంగా నమోదైంది. పూర్తి ఆర్థిక సంవత్సరానికి 7 శాతం వృద్ధి రేటు నమోదైంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యలోటు జీడీపీలో 5.63 శాతంగా నమోదైంది. వాస్తవానికి బడ్జెట్‌లో 5.8 శాతంగా నమోదు కావొచ్చునని అంచనా వేశారు. వాస్తవ రూపంలో చూసినప్పుడు ఆదాయం, వ్యయం మధ్య వ్యత్యాసం రూ.16.53 లక్షల కోట్లుగా ఉన్నట్లు అధికార గణాంకాలు వెల్లడించాయి. స్థూలంగా పన్నుల రూపంలో రూ.23.26 లక్షల కోట్లు ప్రభుత్వానికి రాగా వ్యయం రూ.44.42 లక్షల కోట్లుగా ఉంది.

## దేశంలో నేడు చివరి దశ పోలింగ్...

### అన్ని ఏర్పాట్లు పూర్తి

(మొదటిపేజీ తరువాయి)

ఒడిశా అసెంబ్లీలోని 42 స్థానాలకు కూడా ఎన్నికలు నిర్వహించనున్నారు. ఉత్తరప్రదేశ్ లో 13, పంజాబ్ లో 13, పశ్చిమ బెంగాల్ లో 9, బీహార్ లో 8, ఒడిశాలో 6, హిమాచల్ ప్రదేశ్ లో 4, ఝార?ండ్ లో 3, ఛండీగఢ్ లో ఒక లోక్ సభ స్థానానికి ఎన్నికలు జరగనున్నాయి. చివరి దశ ఎన్నికల్లో పోటీ పడుతున్న వారిలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్, బాలీవుడ్ క్వీన్ కంగనా రనౌత్, తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ తదితరులు ఉన్నారు. ఏడో దశ పోలింగ్ లో 10.06 కోట్ల మంది ఓటర్లు పాలుపంచుకోనున్నారు. పోలింగ్ తీరును పర్యవేక్షించేందుకు 172 మంది ఎన్నికల పరిశీలకులను నియమించారు. 2,707 ఫ్లయింగ్ స్క్వాడ్లను... 2,799 స్టాటిక్ సర్విలెన్స్ టీమ్ లు... 1,080 నిఘా బృందాలు, 560 వీడియో మానిటరింగ్ టీమ్ లను ఏర్పాటు చేశారు. రహదారి తనిఖీల నిమిత్తం దాదాపు 1,100కి పైగా చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు.

## రాజకీయాల్లో ఊహించని ట్విస్ట్..

(మొదటిపేజీ తరువాయి)

గెలుచుకుంటే.. కచ్చితంగా కేంద్రంలో ఎవరు అధికారంలోకి వచ్చినా జగన్ కీలకం అవుతారు. అందుకే కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ఇండియా కూటమి నుంచి వైసీపీకి రాయబారాలు మొదలయ్యాయని ప్రచారం జరుగుతోంది. వైసీపీకి ఎక్కువ ఎంపీ సీట్లు వచ్చినా.. ఎన్డీయే కూటమిలో టీడీపీ ఉండడంతో బీజేపీకి మద్దతు ఇచ్చే ఛాన్స్ లేదంటున్నారు. దీంతో ఇండియా కూటమి నేతలు జగన్ మద్దతు పొందేందుకు తీవ్రంగానే ప్రయత్నాలు చేస్తున్నారు. బీజేపీ ఏపీలో టీడీపీతో కలవడంతో తమతో కలిసి రావాలని ఇండియా కూటమి నేతలు జగన్‌పై ఒత్తిడి చేస్తున్నారని తెలుస్తోంది. మొత్తమ్మీద ముందు ముందు రాజకీయాలు ఎలా ఉండబోతున్నాయనది ఆసక్తికరంగా మారింది. 400 సీట్ల గెలుపు లక్ష్యంతో బరిలోకి దిగుతున్న బీజేపీకి దక్షిణాదిలో ఎంపీ సీట్లు కీలకం కాబోతున్నాయి. అత్యధిక ఎంపీ స్థానాలు ఉన్న యూపీతో పాటు బీహార్‌లో ఈసారి కమలం పార్టీకి సీట్లు తగ్గితే ఏంటి పరిస్థితి అన్న ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. ఉత్తర, పశ్చిమ, తూర్పు ప్రాంతాల్లో గత ఎన్నికల్లో బీజేపీకి అత్యధిక స్థానాలు దక్కాయి. కానీ ఈసారి అక్కడ సీట్లు తగ్గే అవకాశం లేకపోలేదన్న వాదనలు ఉన్నాయి. అలాంటి తరుణంలో బీజేపీకి దక్షిణాది రాష్ట్రాల్లో ఎంపీ స్థానాలు కీలకం అవుతాయి. కూటమిగా ఏపీలో బరిలో దిగడంతో బీజేపీకి కలిసొచ్చే అవకాశాలు ఉన్నాయంటున్నారు. అందుకే ఏపీపై ఇండియా కూటమి ఫోకస్ పెట్టినట్లు చెబుతున్నారు. జూన్ 4న జడ్జిమెంట్ డేన అధికారం ఎవరిదో తేలిపోనుంది.

## ఆ ముగ్గురు అధికారులపై వెంటనే నిర్ణయం తీసుకోండి

(మొదటిపేజీ తరువాయి)

వినతిపై వెంటనే తగిన నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని ధర్మాసనం స్పష్టంచేసింది. త్రిపాఠీ, గార్గ్, నారాయణ స్వామిలపై చర్యలు తీసుకోవాలని, వారు పని చేస్తున్న స్థానాల నుంచి మార్చాలంటూ తానిచ్చిన వినతిపత్రంపై ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకోకపోవడాన్ని చట్ట విరుద్ధంగా ప్రకటించాలని కోరుతూ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యం గురించి పిన్నెల్లి తరపు సీనియర్ న్యాయవాది టి.నిరంజన్‌రెడ్డి గురువారం కోర్టు విచారణ మొదలు కాగానే న్యాయమూర్తులు జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి, జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప ధర్మాసనం ముందు ప్రస్తావించారు. లంచ్‌మోషన్ రూపంలో అత్యవసర విచారణకు అభ్యర్థించారు. లంచ్‌మోషన్ అవసరం లేదని ధర్మాసనం మొదట చెప్పింది. అయితే నిరంజన్‌రెడ్డి అత్యవసరాన్ని వివరించారు. ఈ ముగ్గురు అధికారులు పిన్నెల్లికి వ్యతిరేకంగా ఉన్నారని, ఆయన్ని కౌంటింగ్ ప్రక్రియలో పాల్గొనకుండా చేసేందుకు కోర్టుకు సైతం తప్పుడు సమాచారం ఇచ్చి, తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారన్నారు. ఈవీఎంల కేసులో పిన్నెల్లికి ముందస్తు బెయిల్ మంజూరు చేసిన తరువాత తిరిగి హత్యాయత్నం కేసులు పెట్టిన విషయాన్ని వివరించారు. ఈ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పిటిషనర్ ఇచ్చిన వినతిపత్రంపై ఎన్నికల సంఘం ఎలాంటి చర్యలు తీసుకోలేదని చెప్పారు. దురుద్దేశపూర్వకంగా వ్యవహరిస్తున్న ఈ అధికారులను పిటిషనర్‌పై నమోదు చేసిన కేసుల దర్యాప్తు నుంచి దూరంగా ఉంచాలన్నారు. కౌంటింగ్ పూర్తయ్యే వరకు వారిని విధుల నుంచి దూరంగా ఉంచితే సరిపోతుందని వివరించారు. దీంతో ధర్మాసనం లంచ్‌మోషన్ ద్వారా అత్యవసర విచారణకు అనుమతినిచ్చింది.

**ఏబీ వెంకటేశ్వరరావు చెప్పినట్లే ఐజీ చేస్తున్నారు**

గురువారం సాయంత్రం ఈ వ్యాజ్యం విచారణకు రాగా, పిన్నెల్లి తరఫు న్యాయవాది నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. ఐజీ త్రిపాఠీ, ఇన్‌స్పెక్టర్ నారాయణస్వామిలపైనే తమకు అభ్యంతరం ఉందన్నారు. సీనియర్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావుకు సర్వశ్రేష్ఠ త్రిపాఠీ అత్యంత సన్నిహిత మిత్రుడుని, ఆయన చెప్పినట్లే చేస్తున్నారని తెలిపారు. అలాగే నారాయణ స్వామి ఓ పార్టీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అని చెప్పారు.

వీరిద్దరూ పిన్నెల్లి పట్ల దురుద్దేశపూర్వకంగా వ్యవహరిస్తూ తప్పుడు కేసులతో వేధిస్తున్నారని, కోర్టును సైతం తప్పుదోవ పట్టిస్తున్నారని, దీనిని తీవ్రంగా పరిగణించాలని కోరారు. ఈ నెల 4 వరకు పిటిషనర్‌పై ఎలాంటి క్రిమినల్ కేసులు నమోదు చేయకుండా, ఆ కేసుల దర్యాప్తులో వీరు భాగం కాకుండా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఎన్నికల సంఘం, పోలీసుల తీరును చూస్తుంటే రాష్ట్రంలో న్యాయ పాలన ఉందా అన్న సందేహం కలుగుతోందన్నారు. కోర్టు మాత్రమే తమకు రక్షణగా ఉందని, అందుకే మరోసారి కోర్టును ఆశ్రయించామని నిరంజన్‌రెడ్డి వివరించారు. ఈ సమయంలో ధర్మాసనం స్పందిస్తూ.. పిన్నెల్లి వినతిపత్రంపై మీరేం చేస్తున్నారని ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించింది. దీనికి ఎన్నికల సంఘం తరఫున సీనియర్ న్యాయవాది అవినాష్ దేశాయ్ స్పందిస్తూ.. తగిన నిర్ణయం తీసుకోవాలని అధికారులకు సూచిస్తానన్నారు. వినతిపత్రం తమకు ఇవ్వలేదని, డీజీపీకి ఇచ్చారని చెప్పారు. దీంతో ధర్మాసనం హోంశాఖ న్యాయవాదిని వివరణ కోరింది. ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున డీజీపీ కూడా ఎన్నికల సంఘం పరిధిలోనే పని చేస్తుంటారని తెలిపారు. నిర్ణయం తీసుకోవాల్సింది ఎన్నికల సంఘమేనన్నారు. పిన్నెల్లి తన పిటిషన్‌లో కొందరు పోలీసు అధికారులపై తీవ్రమైన ఆరోపణలు చేశారని, అందువల్ల ఆయన వినతిపై ఏదో ఒక నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని ధర్మాసనం స్పష్టం చేసింది. రేపటికల్లా తగిన నిర్ణయం వెలువరించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని, ఎన్నికల ప్రధాన అధికారిని, డీజీపీని ఆదేశించింది. పిన్నెల్లి దాఖలు చేసిన ఈ వ్యాజ్యాన్ని వినతి పత్రంగా పరిగణించాలని ఎన్నికల సంఘానికి స్పష్టం చేసింది.

## జూన్ 5 లోపు ఏపీలో రుతుపవనాలు ప్రవేశించే అవకాశం: ఐఎండీ

(మొదటిపేజీ తరువాయి)

రుతుపవనాలు ప్రవేశిస్తాయని వెల్లడించింది. ప్రస్తుతం నైరుతి రుతుపవనాలు కేరళ, ఈశాన్య రాష్ట్రాల్లో విస్తరించాయని ఐఎండీ తాజా బులెటిన్ లో తెలిపింది.

## బర్డ్‌ఫ్లూపై రాష్ట్రాలకు కేంద్రం అలర్ట్

(మొదటిపేజీ తరువాయి)

వెల్లడించాయి. యాంటీవైరల్ ఔషధాలు, పీపీఈ కిట్లు, మాస్కులు అందుబాటులో ఉండాలని పేర్కొంది. ఇన్‌ఫెక్షన్ సోకిన పక్షులను వధించే వారితోపాటు పర్యవేక్షకుల నుంచి క్రమంగా నమూనాలు తీసుకొని %ఎ5చీ%1 పరీక్షలు నిర్వహించాలని తెలిపింది.

## రాజ్ భవన్‌కు వెళ్లి గవర్నర్‌కు వినతిపత్రం అందజేసిన పురందేశ్వరి

(మొదటిపేజీ తరువాయి)

కోరుతూ గవర్నర్ కు వినతి పత్రం అందించారు.

ఆర్బీఐ జాబితాలో పేర్కొన్న ప్రకారం ఏపీ ప్రభుత్వం తీసుకువచ్చిన అప్పులు, ఆస్తులు తాకట్టు పెట్టి తెచ్చిన అప్పులు, కార్పొరేషన్ల ద్వారా తీసుకువచ్చిన అప్పులు, కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బకాయిలు, చెల్లించిన బిల్లులు... ప్రభుత్వ ఉద్యోగుల పీఎఫ్, ఇతర ఆర్థిక సంస్థల నుంచి తెచ్చిన అప్పుల వివరాలు, ప్రభుత్వ ఉద్యోగులకు టీఏ, డీఏ బకాయిలు, రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్న కేసులు... తదితర వివరాలు అందించేలా రాష్ట్ర సీఎస్ కు నిర్దేశించాలని పురందేశ్వరి గవర్నర్ ను కోరారు. పురందేశ్వరితో పాటు ఇతర బీజేపీ నేతలు సాధినేని యామినీ చౌదరి, కాపు రామచంద్రారెడ్డి, పాతూరి నాగభూషణం, బిట్ర శివన్నారాయణ కూడా గవర్నర్ ను కలిసిన వారిలో ఉన్నారు.

## కౌంటింగ్ కు ముందే టీడీపీ అభ్యర్థులు తమ నియోజకవర్గాలకు చేరుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

నియోజకవర్గాలకు చేరుకోవాలని చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా సమస్యాత్మక నియోజకవర్గాల అభ్యర్థులు అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. అంతకుముందు, పార్టీ శ్రేణులను ఉద్దేశించి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. కూటమి విజయంలో సందేహాలు అవసరం లేదని, అలాగని శ్రేణులు ఉదాసీనంగా ఉండరాదని అన్నారు. కౌంటింగ్ సమయంలో టెన్షన్ పడొద్దని, ఎవరూ తొందరపాటు చర్యలకు దిగొద్దని చంద్రబాబు స్పష్టం చేశారు.

# ధనలక్ష్మి బ్యాంక్ నూతన బ్రాంచి ప్రారంభోత్సవం.





**రాజమహేంద్రవరం రూరల్,విశ్వం వాయిస్ న్యూస్:**
ధనలక్ష్మి బ్యాంక్ నూతన బ్రాంచి ధవలేశ్వరంలో గురువారం ఉదయం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్ర్యక్రమానికి ముఖ్య అతిధులుగా ధనలక్ష్మి బ్యాంక్ జనరల్ మేనేజర్ జాన్ వర్గీస్ మరియు రీజనల్ హెడ్ కె. సత్యనారాయణ, క్రెడై అధ్యక్షుడు మన్యం ఫణి హాజరయ్యారు. ఈ సందర్భంగా రీజనల్ హెడ్ సత్యనారాయణ మాట్లాడుతూ ధవిలేశ్వరం బ్రాంచ్ ఆంధ్రప్రదేశ్ లో ఇరవయివ బ్రాంచ్ అని ధనలక్ష్మి బ్యాంక్ మొత్తం 261 శాఖలు ఉన్నాయని, బ్యాంక్ లో అన్ని రకాల సేవింగ్స్,ఫిక్సడ్,డిపాజిట్ సౌకర్యాలు మరియు అన్ని లోను సదుపాయాలన్నా యన్నారు.బ్రాంచ్ మేనేజర్ జీవీ మురళీకృష్ణ మాట్లాడుతూ బ్యాంక్ ప్రారంభోత్సవానికి హాజరయిన ఖాతాదారులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# బాల వితంతువు అయినా దేశబాంధవిగా వెలుగొందింది-

### ఘనంగా దువ్వూరు సుబ్బమ్మ వర్ధంతి



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**
దేశ స్వాతంత్ర్య సమరోధ్యమంలో బాల వితంతువు అయినా ఏ నిరాశ చెందకుండా దేశ బాంధవి గా దువ్వూరి సుబ్బమ్మ పేరు గడించారని నివాళు లు అర్పించారు. ఆంధ్రకేసరి యువజన సమితి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుల పార్కు లో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు దువ్వూరి సుబ్బమ్మ 60వ వర్ధంతి సమితి అధ్యక్షులు దేశరెడ్డి బలరామనాయుడు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా సీనియర్ సిటిజన్ వర్ధిపాటి రాజేశ్వరరావు మాట్లాడుతూ సమరయోధుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో విశేషం అని అభినందించారు. సమితి కార్యదర్శి మాదిరాజు శ్రీనివాస్, సమితి సభ్యులు దూర్వాసుల సత్యనారాయణ , తొక్కుల రమేష్, గునిపూడి గౌతమ్, బ్రాహ్మణ నాయకులు నందనవనం జయకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.


# అంకితభావంతో పనిచేస్తే ఎనలేని గుర్తింపు




**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:**
విధి నిర్వహణలో అంకితభావంతో పని చేసిన నోరి కామశాస్త్రి సేవలు అజరామరమని ప్రజలకు చేసిన సేవలే ఉద్యోగులకు తగిన గుర్తింపు నిస్తాయని విశ్రాంతి ఉపాధ్యాయులు నిమ్మకాయల వెంకటేశ్వరరావు, సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు బుద్ధ రాజు సత్యనారాయణ రాజు పేర్కొన్నారు. రమణయ్యపేట పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తూ పదవీ విరమణ చేసిన దవులూరి వెంకటరమణను అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ మరపురాని ఘట్టం అని, ఉద్యోగికి విధినిర్వహణలో పదవీ విరమణ సహజం అన్నారు. రూల్ ఈజ్ రూల్ రూల్ ఫర్ ఆల్ అనే సిద్ధాంతాన్ని నమ్మి అందరి మన్ననలు పొందడమే కాకుండా ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సేవలందించి అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. రూల్స్ పాటిస్తూ ప్రజల గుండెల్లో ఎంతో పేరు సంపాదించారని, అంకిత భావంతో పని చేస్తే ఎనలేని గుర్తింపు వస్తుంది అనడానికి వెంకటరమణ సేవల నిదర్శనమని పలువురు కొనియాడారు మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో ప్రజలకు సుదీర్ఘకాలం అంకితభావంతో సేవలు అందజేసినందుకు గౌరవంగా చిరు సత్కార్యం చేస్తున్నామన్నారు. పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ మాట్లాడుతూ తన సర్వీస్ అంతా కాకినాడ రూరల్ లోనే కొనసాగిందన్నారు. స్థానిక శాసనసభ్యులు కురసాల కన్నబాబు సహకారంతో రమణయ్యపేట గ్రామ కార్యదర్శిగా ప్రజలకు సేవ చేసే అవకాశం లభించిందని అన్నారు. స్థానిక నాయకులు, పంచాయతీ సిబ్బంది, మీడియా ప్రతినిధులు తనకు ఎంతో సహకారం అందించారని వెంకటరమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అడ్డాల సత్యనారాయణ, రేలంగి బాపిరాజు, ఎస్ శ్రీనగేష్, చింతపల్లి సుబ్బారావు, డి సుబ్రహ్మణ్యం, రాజా, అడబాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్న పోస్టల్ ఇన్స్పెక్టర్






**చింతూరు విశ్వం వాయిస్ న్యూస్:**
పోస్టల్ ఇన్స్పెక్టర్ షేక్.అబ్దుల్ రాష్ట్రస్థాయి అవార్డును అందుకున్నారు. వివరాల్లోకి వెళితేనెట్ ఎడిషన్ అకౌంట్స్ ఓపెనింగ్ కేటగిరిలో రాష్ట్రస్థాయిలో127 సబ్ డివిజన్లు వున్నాయి.వాటిలో చింతూరు సబ్ డివిజన్ మొదటి స్థానంలో నిలిచింది. చింతూరు సబ్ డివిజన్ లో ఉన్న పోస్ట్ ఆఫీస్ల నుండి అత్యధికంగా అకౌంట్స్ ఓపెన్ చేసినందుకు గాను పోస్ట్ మాస్టర్ జనరల్ ఎ. ప్రకాష్ చేతుల మీదుగా గురువారం విశాఖపట్నంలో జరిగిన ఎ పి సర్కిల్ కాన్ఫరెన్స్ లో చింతూరు పోస్టల్ ఇన్స్పెక్టర్ కు అందజేసి అభినందనలు తెలియజేశారు. చింతూరు డివిజన్ అకౌంట్స్ ఓపెనింగ్ చేయడంలో రాష్ట్రంలోనే మొదటి స్థానం సాధించడం పట్ల సబ్ డివిజన్లోని పోస్ట్ మాస్టర్లు పోస్టల్ ఇన్స్పెక్టర్ షేక్. అబ్దుల్ కు హర్షం వ్యక్తం చేసి శుభాభినందనలు తెలిపారు.

# ‘రాష్ట్రంలో.. జిల్లాలో కూటమిదే అధికారం’

### కాకినాడ ఎంపీగా తంగెళ్ల, రూరల్ లో పంతం నానాజీల విజయం తథ్యం

### - టీడీపీ రూరల్ ఎన్నికల కోఆర్డినేటర్ నులుకుర్తి వెంకటేశ్వరరావు




**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:**
రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మీద వ్యతిరేకతతో ప్రజలు ఎన్డీఏ కూటమికి ఓట్లు వేశారని జూన్ 4న వెలువడునున్న ఎన్నికల ఫలితాల్లో రాష్ట్రంలోనూ.. జిల్లాలోనూ కూటమి విజయం సాధించి, 140 నుంచి 160 సీట్లతో అధికారంలోకి వస్తుందని టీడీపీ కాకినాడ రూరల్ ఎన్నికల కోఆర్డినేటర్ నులుకుర్తి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. కాకినాడలోని టీడీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో, జిల్లాలో టీడీపీ కూటమి అధికారంలోకి రానుందని, కాకినాడ ఎంపీగా తంగేళ్ల ఉదయ శ్రీనివాస్, కాకినాడ రూరల్ లో ఎమ్మెల్యేగా పంతం నానాజీ విజయం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు రాత్రి 10గంటల సమయం వరకు కొన్ని ప్రాంతాల్లో ఓటు హక్కు వినియోగించుకున్నారని, ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతకు ఇదే నిదర్శనమని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంపై విరక్తి చెందిన ప్రజలు టీడీపీ కూటమికి ఓటు వేశారని తెలిపారు. పోలింగ్ శాతం పెరగడమే దీనికి కారణమని అన్నారు. ఐదు సంవత్సరాల వైసీపీ ప్రభుత్వ పాలనలో అవలంబించిన ప్రజావ్యతిరేక విధానాలు, సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని దివాళ తీయించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని, రాష్ట్రం, కాకినాడ జిల్లాలోని కూటమి అభ్యర్థులే విజయం సాధిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎంపీ, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థులు తంగేళ్ల ఉదయ శ్రీనివాస్, పంతం నానాజీల గెలుపు కోసం ఆయా పార్టీల శ్రేణులు కూడా ఎంతో కృషి చేశారన్నారు. ఎన్నికల్లో సహకరించిన జనసేన, టిడిపి, బిజెపి నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. విలేకరుల సమావేశంలో మద్రివాడ బుజ్జి, నులుకుర్తి జగన్నాధం, దమ్ము నూకరాజు, మల్లంపల్లి నారాయణ, బిక్కిన సత్తిబాబు పాల్గొన్నారు.

# ఐసెట్ ర్యాంకులలో సైతం ఆదిత్య డిగ్రీ కళాశాలదే ప్రభంజనం

### - టాప్ టెన్ లో మూడు ర్యాంక్ లు




**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**
రాష్ట్ర స్థాయి ఐ సెట్-2024 పరీక్ష ఫలితాలలో ఆదిత్య డిగ్రీ కళాశాలల విద్యార్థులు 10 లోపు 3 ర్యాంకులు, 100 లోపు 22 ర్యాంకులు, 1000 లోపు 95 ర్యాంకులతో విజయ దుందుబి మ్రోగించిందని ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి తెలిపారు.ఆదిత్య డిగ్రీ కళాశాల కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం ఉదయం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో టాప్ టెన్ లో మూడు ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. 2 వ ర్యాంకు సాధించిన విద్యార్థి బి. కార్తిక్, 6 వ ర్యాంకు విద్యార్థి ఎస్. దశరధ రామరెడ్డి, 8 వ ర్యాంకు విద్యార్థిని పి. అనుపమలను ప్రత్యేకంగా అభినందించారు. ఆప్టిట్యూడ్, ఇంగ్లీషు ప్రత్యేక అంశాలలో శిక్షణ ద్వారా ఈ ఘన విజయం సాధించామని తెలిపారు. అలాగే ఆదిత్య ర్యాంకులతో పాటు క్యాంపస్ ఇంటర్వ్యూల ద్వారా 52 ఎం.ఎన్.సి కంపెనీలలో 10, 140 పైగా ఉద్యోగాలు సాధించి అరుదైన ఘనత సాధించారని తెలిపారు ఆదిత్య డిగ్రీ కళాశాలల డైరెక్టర్ డా. ఎన్.సుగుణారెడ్డి మాట్లాడుతూ 100 లోపు 22 ర్యాంకులు సాధించడం ఆదిత్యకు మాత్రమే సాధ్యమని అందుకు కృషి చేసిన అధ్యాపకబృందం అభినందనీయం అని తెల్పారు.విద్యార్థులు వరుసగా ఎల్. యశ్వంత్ సాయిరామ్ కుమార్ (19 వ ర్యాంకు), కె. నాగదుర్గా ప్రసాద్, (27 వ ర్యాంకు) ఎ.తరుణ్ ఆదిత్య శ్రీ వర్ధన్ (28 వ ర్యాంకు), బి.శ్రీకాంత్ (33 వ ర్యాంకు), కె.డి.యన్ నిఖిత (39 ర్యాంకు), సి. హెచ్.దేవి శైలజ (43 వ ర్యాంకు), కె.శ్రీ సాయి వినయ్ (58 వ ర్యాంకు), ఎన్.నితిన్ సాగర్ (62 వ ర్యాంకు), పి.వి.యల్ దివ్య (63 వ ర్యాంకు), ఎ.ఐజాబ్బాబు (64 వ ర్యాంకు), కె.లక్ష్మిప్రసన్న (69 వ ర్యాంకు), ఎ.మానసప్రియ (71 వ ర్యాంకు), వి.ధరణి (73 వ ర్యాంకు), బి. నయన (74 వ ర్యాంకు), పి.ఎస్.వి. అవినాష్ (77 వ ర్యాంకు), యమ్.వి.సుజాత (83 వ ర్యాంకు), డి.మనిసాయి (88 వ ర్యాంకు)బీ యమ్.ఉదయాసాత్విక్ (93 వ ర్యాంకు), వై.సత్య (94 వ ర్యాంకు)లతో ఆదిత్యకు ప్రత్యేకస్థానం సుస్థిరం చేసారని వివరించారు. ఆదిత్య కళాశాలల ప్రిన్సిపాల్స్ సి.హెచ్. ఫణికుమార్, ఎస్.ఎన్. రెహమాన్ మాట్లాడుతూ ఆదిత్యలో ఉద్యోగం ఛాన్స్ కాదని ఛాయిస్ అని ప్రకటించారు.




# పదవీ విరమణ పొందిన పోలీసు సిబ్బందినీ ఘన సత్కారం

### - ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో జిల్లా ఎస్పీ






**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
తూర్పుగోదావరి జిల్లా పరిధిలో 31న శనివారం పదవి విరమణ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పదవి విరమణ చేసిన ఎస్సై జి. ఝాన్సీ (డబ్ల్యు ఎస్ ఐ-1508)ని మరియు ఏ.ఆర్.ఎస్.ఐ పి. ప్రభు ప్రసాద్(అర్ ఎస్ఐ-227)లని జిల్లా ఎస్పీ పి. జగదీష్ సాలువ కప్పి ఘనముగా సన్మానం చేసి పూలమాలలతో సత్కరించి, జ్ఞాపికను అందజేసినారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వీరు పోలీస్ డిపార్ట్మెంట్ కు చేసిన సేవలను ప్రత్యేకంగా కొనియాడినారు.వారి భావి జీవితం నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో తులతూగాలని మనస్పూర్తిగా కోరుకుంటూ, హృదయపూర్వక పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేసినారు. మరియు పదవి విరమణ పొందిన తర్వాత డిపార్ట్మెంట్ పరంగా ఏ అవసరం ఉన్నా సరే స్వయంగా వచ్చి తనను కలవచ్చని భరోసా ఇచ్చినారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి(లా అండ్ ఆర్డర్) పి. అనిల్ కుమార్, అడిషనల్ ఎస్పీ(ఎడ్మిన్)ఎస్. ఆర్. రాజశేఖర్ రాజు, అడిషనల్ ఎస్పీ(ఏ ఆర్) ఎల్. చెంచి రెడ్డి,జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు ఆర్. రఘురాం, ఉపాధ్యక్షులు జె. సాయి మహేష్ మరియు ఇతర అధికారులు,సిబ్బంది పదవీ విరమణ పొందిన వారి యొక్క కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి రావాలి

### - డాక్టర్ గూడూరి గెలవాలని...

### - దేవీచౌక్ అమ్మవారికి

### 216 కొబ్బరికాయలు కొట్టిన దుంగా మంగా సురేష్ దంపతులు

### - 250 మందికి అల్పాహారం పంపిణీ




**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి అధికారం లోకి రావాలని, రాజమండ్రి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ గూడూరు శ్రీనివాస్ అత్యధిక మెజార్టీతో విజయం సాధించాలని కోరుతూ ఆర్యాపురం సత్యనారాయణస్వామి దేవస్థానం చైర్మన్ దుంగా మంగా సురేష్ దంపతుల ఆధ్వర్యంలో 216 కొబ్బరి కాయలు కొట్టారు.దేవీచౌక్ లోని శ్రీ బాలా త్రిపుర సుందరిదేవీ ఆలయం వద్ద శుక్రవారం ఉదయం దుంగా మంగా సురేష్ దంపతులు,ఇతర నాయకులు 216 కొబ్బరికాయలు కొట్టారు.అనంతరం పుష్కరాల రేవు,గోకవరం బస్టాండ్ మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ వద్ద 250 మందికి అల్పహారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా దుంగ మంగ మాట్లాడుతూ పేదల పక్షపాతి, ప్రజాక్షేమం కోసం కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డికి ఆ కనకదుర్గమ్మ ఆశీస్సులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మళ్ళీ అధికారంలోకి రావాలని, అలాగే సౌమ్యులు,పేదల పెన్నిధి డాక్టర్ గూడూరు శ్రీనివాస్ రాజమండ్రి ఎంపీగా అత్యధిక మెజారిటీతో విజయం సాధించి పార్లమెంటు పరిధిలో అభివృద్ధి చేయాలని, ప్రజలకు మేలు జరగాలని ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు గేడి అన్నపూర్ణ రాజు, మురళి,కనకదుర్గ, గుడాల శ్యాంసుందర్,భవాని, నాగేంద్ర,దుంగ కుమార్,గుడాల సింహాచలం,దుంగా హైమలత,కాకర వాణి,బత్తిన హర్ష,బత్తిన అఖిల్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ చేసిన ఆర్టీసీ కండక్టర్ జిఎస్ నారాయణ కు సన్మానం

**ఏలేశ్వరం, మే 31, విశ్వం వాయిస్ న్యూస్,,**
ఏలేశ్వరం, స్థానిక ఏపీఎస్ఆర్టీసీ డిపోలో కండక్టర్గా పనిచేసి పదవి విరమణ పొందిన జిఎస్ నారాయణను నేషనల్ మజ్దూర్ యూనియన్ డిపో కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. డిపో గ్యారేజ్ ఆవరణలో నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి డిపో మేనేజర్ జి వి ఎస్ నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీలో కండక్టర్ ఉద్యోగం కత్తి మీద సాములాడిది అన్నారు. భిన్న మనస్తత్వాలు గల ప్రయాణికులను ఎప్పటికప్పుడు సముదాయించడం, సహనంతో సమాధానం చెప్పడం, కష్టనష్టాలు కోర్చి ఎండైనా వరదలైన రేయింబవళ్లు డ్యూటీ చేయడం చిన్న విషయం కాదన్నారు. ఎన్ని కష్టనష్టాలకు కండక్టర్ ఉద్యోగం లో ఏ విధమైన రిమార్కు లేకుండా పదవీ విరమణ చేయడం చాలా గొప్ప విషయం, అందరూ సంతోషించదగ్గ విషయం అన్నారు. తొలుత ఈ సమావేశంలో కండక్టర్ జిఎస్ నారాయణ కు పూలమాలవేసి, దుస్సాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఎన్ ఎమ్ వి ఏ అధ్యక్ష కార్యదర్శులు కె ఎస్ కె రావు, కె త్రిమూర్తులు, జిల్లా వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ కె రవి, సభ్యులు జి అప్పలరాజు, ఎస్ సి హెచ్ బాలు, శేఖర్, దొరబాబు, సహోద్యోగులు, గ్యారేజ్ సిబ్బంది పాల్గొన్నారు.



విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

శనివారం/
జూన్ / 01/ 2024

04

www.viswam
voice.com


# దేవకీ నందన వాసుదేవ' ఇది మంచి మాస్ సినిమా

**- మంచి కథ, కథనం గల సినిమా 'దేవకీ నందన వాసుదేవ'**

**- అన్ని వర్గాల ప్రేక్షకులను తప్పకుండా అలరిస్తుంది**

**- హీరో అశోక్ గల్లా, దర్శకుడు అర్జున్ జంధ్యాల, నిర్మాత బాలకృష్ణ సోమినేని**



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక :**
'దేవకీ నందన వాసుదేవ' సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తుందని,ఇందులో కథ, కథనం వినూత్నంగా ఉంటుందని చిత్ర హీరో అశోక్ గల్లా,దర్శకుడు అర్జున్ జంధ్యాల,నిర్మాత బాలకృష్ణ సోమినేని చెప్పారు.హనుమాన్ సినిమా కు కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం చేసిన ప్రశాంత్ వర్మ అందించిన కథతో అశోక్ గల్లా కథానాయకుడిగా,మానస వారణాసి హీరోయిన్ గా అర్జున్ జంధ్యాల దర్శకత్వంలో రూపొందుతోన్న 'దేవకీ నందన వాసుదేవ' సినిమాలో ఒక కీలక మైన పాటను స్థానిక శివజ్యోతి థియేటర్ లో అభిమానుల సమక్షంలో చిత్ర బృందం విడుదల చేసింది. అనంతరం హెూటల్ షెల్టాన్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో హీరో అశోక్ గల్లా మాట్లాడుతూ సూపర్ స్టార్ కృష్ణ ఆశీస్సులతో ఆయన పుట్టినరోజున రాజమండ్రిలో పాటను విడుదల చేయడం ఆనందంగా ఉందన్నారు. "ఇది మాస్ సినిమాయే. ప్రస్తుతం పాన్ ఇండియా మూవీస్ వస్తున్న తరుణంలో తెలుగుదనం పుష్కలంగా ఉండేవిధంగా ఈ సినిమా రూపొందుతోంది. ఒక పట్టణంలో జరిగిన కథ ఇది. సినిమాలో ట్విస్ట్ లు ఉంటాయి, ఇది యాక్షన్ డ్రామా సినిమా" అని ఆయన వివరించారు. ఈ సినిమా తర్వాత సితార ప్రొడక్షన్స్ బ్యానర్ లో చేస్తున్నట్లు ఆయన తెలిపారు. దర్శకుడు అర్జున్ జంధ్యాల, మాట్లాడుతూ గుణ 369 సినిమా చేసిన తాను అశోక్ గల్లాతో సినిమా చేస్తుండడం ఆనందంగా ఉందన్నారు. ప్రశాంత్ వర్మ ఈ చిత్రానికి కథ అందించగా , నటీనటులు , సంగీతం అన్నీ చక్కగా కుదిరాయని అయన తెలిపారు. ఈ మధ్య కాలంలో చూడని కొత్త సినిమాగా ఇది ఉంటుందని ఆయన అన్నారు. సంగీత దర్శకుడు బీమ్స్ సిసిరోలియా మాట్లాడుతూ ఈ ప్రాంతంలోనే బీఈడీ చేసి, ఉపాధ్యాయునిగా పనిచేసిన తాను సంగీత దర్శకుడుగా ఈ చిత్రానికి సంగీతం అందించి,ఇక్కడే పాటను విడుదల చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆ పాటను పాడి అలరించారు.నూతన నిర్మాత బాలకృష్ణ సోమినేని మాట్లాడుతూ ఈ సినిమా విశ్రాంతి తర్వాత వచ్చే సీన్ ని ఎవరూ ఊహించలేరని,అంత గొప్పగా ఈ సినిమా ఉంటుందని అన్నారు.'మా సినిమాలో మంచి కథ ఉంది.కథనం ఉంది.దమ్ముంది.తప్పకుండ అందరినీ అలరిస్తుంది' అని ఆయన ధీమా వ్యక్తం చేసారు.



# ఏపీలో అధికారులు భూ రికార్డులను ఇష్టారాజ్యంగా మార్చేస్తున్నారా ! : హైకోర్టు సీరియస్

**కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్**
అధికారులు ఏ కార్యక్రమం తలపెట్టినా.. దాని గురించి ముందుగా ప్రజలకు అవగాహన కల్పించాలి. అంతే తప్ప తమ ఇష్టమొచ్చినట్లు చేస్తామంటే విషయం కోర్టులకు చేరడం ఖాయం. ఆంధ్రప్రదేశ్‌లో అదే జరిగింది. భూముల రీ సర్వే పేరుతో రెవెన్యూ రికార్డులను ఇష్టం వచ్చినట్లు మార్చేస్తే కుదరదని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. అంతేకాదు.. "ఏ ఆధారాలతో భూ రికార్డులు మారుస్తున్నారు? యజమానులకు నోటీసులు ఇవ్వకుండా ఎలా నిర్ణయం తీసుకుంటారు?" అని అధికారులను నిలదీసింది. భూముల యజమానులకు తెలీకుండా, వారికి నోటీసులు పంపకుండా.. వారి వివరణ తీసుకోకుండా రికార్డులలో పేర్లు ఎందుకు మార్చుతున్నారని హైకోర్టు ఫైర్ అయ్యింది.తమ భూములను ప్రభుత్వ భూములుగా మార్చేశారనీ, ఇందుకు సంబంధించి కలిగిరి మండల తహశీల్దారు ఇచ్చిన ఉత్తర్వుల్ని వెంటనే ఆపాలని నెల్లూరు జిల్లా పరికోట గ్రామానికి చెందిన కొందరు హైకోర్టులో పిటిషన్లు వేశారు. గ్రామంలోని 227(1), 227 (2) భూములు తమవి కాగా.. సమగ్ర భూముల రీ సర్వే పేరుతో వాటిని ప్రభుత్వ భూములుగా మార్చారని కోట మహేశ్వరరెడ్డి, మరో వ్యక్తి హైకోర్టుకు వెళ్లారు. 1961 నుంచి 6 ఎకరాలకు పైగా భూమి తమదిగా ఉందనీ, రెవెన్యూ రికార్డుల్లో కూడా ఈ వివరాలు ఉన్నాయని వారు తెలిపారు. సమగ్ర భూ రీ సర్వే తర్వాత అడంగళ్ రిపోర్టులో తమ భూముల్ని, ప్రభుత్వ భూమిగా మార్చేశారనీ, దీనిపై తమకు ఎలాంటి నోటీసులూ ఇవ్వలేదని వారు హైకోర్టుకు తెలిపారు.ఈ పిటిషన్లను హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి విచారించారు. ఆర్ ఓ ఆర్ -1బి (రికార్డు ఆఫ్ రైట్స్)లో ఆ భూములు పిటిషనర్లకి చెందినవిగా ఉండగా.. అడంగళ్ రిపోర్టులో ప్రభుత్వ ఆస్తిగా ఎందుకు చూపారని జడ్జి ప్రశ్నించారు. ఏ ఆధారంతో మార్చారో చెప్పాలని ప్రభుత్వ ఏ జీ పీ ని ఆదేశించారు. దీన్ని పరిశీలించి, వివరాలు ఇచ్చేందుకు గడువు ఇవ్వాలని ఏజీపీ కోరారు. అధికారులు తప్పు చేసినట్లు కనిపిస్తోందనీ, అందువల్ల తహశీల్దారు జారీచేసిన ఉత్తర్వుల్ని నిలిపేస్తున్నట్లు తెలిపారు. మొత్తంగా కలిగిరి మండల తహశీల్దారు ఇచ్చిన ఉత్తర్వులను హైకోర్టు నిలిపివేసింది. పిటిషనర్ల భూముల్లో జోక్యం చేసుకోవద్దని తేల్చిచెప్పింది.ఇలాంటిదే మరో కేసు:పశ్చిమ గోదావరి జిల్లా, మొగల్తూరు మండలం, రామన్న పాలెం గ్రామానికి చెందిన సత్యనాగేంద్రప్రసాద్ తనకు ఉన్న 72 సెంట్ల స్థలాన్ని ఆర్ ఓ ఆర్ లో మరో వ్యక్తి పేరుపై మార్చటాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ వేశారు. తనకు నోటీసు ఇవ్వకుండా, తాను చెప్పుకునే ఛాన్సే ఇవ్వకుండా అధికారులు ఇష్టం వచ్చినట్లు పేరు మార్చేశారనీ, ఏపీ పట్టాదారు పాస్ పుస్తకం చట్ట నిబంధనలకు విరుద్ధంగా రెవెన్యూ అధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. దీనిపై కూడా హైకోర్టు జడ్జి జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి విచారించారు. పై కేసు తరహాలోనే ఈ కేసులో కూడా అధికారులపై ఫైర్ అయ్యారు. పూర్తి వివరాల్ని తమ ముందు ఉంచాలని ఏజీపీని ఆదేశించారు.




## సీతానగరం మండలంలో
# బంగారం అమ్మకాల్లో మోసాల భూతం

**బంగారం నాణ్యత పరిశీలనలో మోసాలు తప్పని వైనం**
**వినియోగదారులకు కుచ్చుటోపి. అనుమతులు లేని యంత్రాలతో దందా.**



**సీతానగరంవిశ్వం వాయిస్**
**ది**నపత్రి క: ధనం లేకున్నా తులం బంగారం అయినా ఒంటి మీద ఉండాలనేది సగటు మధ్య తరగతి ప్రజల మనోగతం. బంగారాన్ని లక్ష్మీదేవిగా భావించి వ్యవసాయ పంట డబ్బులు చేతికి వచ్చిన తరువాత కొన్ని గ్రామల బంగారం కొనుగోలు మండల ప్రజలు చేస్తున్నారు. కొన్న బంగారాన్ని మార్చి మరో ఆభరణం కోసం వెళితే పాత బంగారంలో కల్తీ ఉందంటూ వ్యాపారులు కొసరుతుండడం ఈ మధ్య భాగా ఎక్కువైంది. దీనికి ప్రధాన కారణం ప్యూరిటీ చెక్ చేసే యంత్రాలను వాడకుండా వ్యాపారులు కొన్న బంగారంలో కత్తెర పెడుతూ జనాన్ని దోచుకునే వారి సంఖ్య బాగానే పెరిగిందని చెప్పవచ్చు. సీతానగరం మండల కేంద్రలో బంగారం వ్యాపారమంతా బాగానే జరుగుతుంటుంది. నిత్యం కొన్ని వందల గ్రాముల బంగారం వ్యాపారం జరుగుతుంది. పెళ్లిళ్ల సీజన్‌లో మాత్రం కొనేవారి సంఖ్య భారీగానే ఉంటుంది. ఆషాఢ మాసంలో మాత్రం పాత బంగారంతో కొత్త ఆభరణాలు చేయించేకునే వారి సంఖ్య ఈ మధ్య బాగా పెరిగింది. ఇంతకుముందు పెళ్లినాడు ఏ నగలైతే పెట్టేవాళ్లో వాటిని భద్రంగా కాపాడుకుంటూ శుభకార్యాల్లో ధరించేవాళ్లు కానీ ప్రస్తుతం ట్రెండ్ మారడంతో పాత నగలను ఫ్యాషన్‌కు అనుగుణంగా మార్చుకోవడం పరిపాటిగా మారింది. మరోపక్క బంగారం ధరలు రోజు రోజుకూ చుక్కలనంటుతున్నాయి. కొనుగోళ్లు మాత్రం తగ్గకపోవడం గమనార్హంగా మారింది. ట్రెండ్‌ను బట్టి పాత బంగారంతో కొత్త నగలు చేయించుకోవాలనుకొన్న వారికి బంగారం షాపు యజమానులు ఈ టంచ్ మిషన్ వ్యాపారులు అమాయక ప్రజలకు కుచ్చుటోపి పెడుతున్నారు. మోసం చేస్తున్న వారిపై ఫిర్యాదులు రాకపోవడంతో పోలీసులు,నిఘా వర్గాలు పట్టించుకోవడం లేదు. బంగారం మోసాలపై నిత్యం వినియోగదారులకు సహాయపడేందుకు ఉన్న బీఐఎస్ తన పని మరిచిపోయినట్టుంది. లీగల్ మెట్రాలజీ అధికారులుసైతం ఇది తమ పనికాదన్నట్లు వ్యవహరిస్తుండడం పలు అనుమానాలకు తావిస్తోంది. సీతానగరం మండల కేంద్రంలోనే అనేక రకాలుగా భారీ మోసాలు జరుగుతున్నా విజిలెన్స్ అధికారులకు మాత్రం కనిపించక పోవడం విడ్డూరంగా ఉంది. అనేక సార్లు తమకు బంగారు ఆభరణాల్లో మోసాలు జరిగాయంటూ దుకాణాల ముందు వినియోగదారులు ఆందోళన చేసిన సంఘటనలు ఉన్నాయి. అయితే ఇవేమీ పట్టించుకొనే పరిస్థితి, తీరిక లేనట్టుంది లీగల్ మెట్రాలజీ శాఖపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటి వరకు అధికారులు బంగారంపై మోసం కేసులు నమోదు చేయకపోవడమే వారి పనితనానికి దర్పణం పడుతోందని చెప్పవచ్చు. బంగారం మోసాలు రోజు రోజుకూ పెచ్చుమీరుతున్నా అధికారులు మాత్రం బంగారం దుకాణం యజమానులతో సత్సంబంధాలు పెట్టుకొని చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అనుమతులు లేని షాపులపై నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాల్సిన అధికారులు ఎందుకు ఉపేక్షిస్తున్నారని వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు. నగ నచ్చకనో,ఆభరణం పాతబడడమో కొత్త మోడల్ మార్కెట్లోకి రావడమో జరుగుతుంది. దీంతో తమ ఆభరణాన్ని కరిగించి మరో ఆభరణం తయారు చేయించుకుందామని బంగారం దుకాణదారుని దగ్గరుకు మహిళలు వస్తారు. పాత నగను కరిగించి దాంట్లో బంగారం శాతం ఎంత ఉందో తెలుసుకోవడానికి ముందే ఒప్పందం కుదుర్చుకున్న టంచ్ మిషన్ దగ్గరికి పంపిస్తున్నారు. ఈ టంచ్ మిషన్‌లో ఒప్పందం మేరకు ముందే సవరించిన రీడింగ్‌తో బంగారం శాతాన్ని నిర్ధారణ చేస్తున్నారు. వాస్తవానికి పాత నగలో ఉన్న బంగారం శాతం కంటే 5 నుంచి 10 శాతం తక్కువగా నిర్ధారణ చేసి వినియోగదారులను మోసం చేస్తున్నారు. ఇది టంచ్ మిషన్‌లతో జరుగుతున్న మోసం. అయితే వాస్తవానికి బంగారం నాణ్యతను పాత బంగారంలో బంగారం శాతాన్ని నిర్ణయించేందుకు బీఐఎస్ (బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్) సంస్థలో నిర్ధారణ చేయించాలి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం బంగారం నాణ్యతను నగలోని బంగారం శాతాన్ని నిర్ధారణ చేయడానికి బీఐఎస్ అనుమతి పొందిన సంస్థలకే నిర్ధారణ అర్హతలు ఉంటాయనే విషయం అందరికీ తెలిసిందే కానీ సీతానగరం మండల కేంద్రంలో మాత్రం ఎలాంటి అనుమతులు లేకుండా ఎక్స్-రే ఫ్లోరోసెన్సు మిషన్ (కంప్యూటర్ అనుసంధాన యంత్రాల టంచ్ మిషన్)తో యదేచ్ఛగా బంగారం నాణ్యత ప్రమాణాలు నిర్ధారణ చేస్తున్నారు. కేవలం బంగారం షాపుల యజమానులే వినియోగదారులను మోసం చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. మండల కేంద్రంలో సుమారు 5 టంచ్ మిషన్లు ఉన్నట్లు తెలుస్తోంది. జీరో దందాలో భాగంగా సాధారణ పేపర్ మాత్రమే ఫ్యూరిటీ పర్సంటేజీలను పేర్కొనడంతో వారి ఆగడాలకు అంతులేకుండా పోతుందని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# కౌంటింగ్ ఏజెంట్లు సత్ప్రవర్తనతో మెలగాలి.. కలెక్టర్ హిమాన్షు శుక్లా

**ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా నిర్వహించడంలో కౌంటింగ్ ఏజెంట్లు సత్ప్రవర్తనతో తమ వంతు పాత్ర పోషించాలి.**

**- ఓట్ల లెక్కింపులో కౌంటింగ్ ఏజెంట్లుకు స్పష్టమైన అవగాహన ఉండాలి**

**- నిబంధనల మేరకు విజయవంతంగా ఓట్ల లెక్కింపుకు సహకరించాలి**

**- జిల్లా ఎన్నికల అధికారి హి మాన్షు శుక్లా**



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**
ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా సరైన ప్రణాళికతో జూన్ 4న ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహిస్తామని ఓట్ల లెక్కింపునకు సంబంధించిన అంశాలపై కౌంటింగ్ ఏజెంట్లు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి హి మాన్షు శు క్లా సూచిం చారు. చేయ్యేరు ఇంజనీరింగ్ కళాశాలల్లోని కౌంటింగ్ కేంద్రాల్లో జూన్ 4న ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవు తుందన్నారు అధికారులు, సిబ్బంది, కౌంటింగ్ ఏజెంట్లు ఉదయం 6 గంటలకల్లా రిపోర్ట్ చేయాలని సూచించారు. కౌంటింగ్ హాల్‌లో అధికా రులకు కౌంటింగ్ ఏజెంట్లు పూర్తిగా సహకరించి అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనం తో ఓట్ల లెక్కింపు జరిపేందుకు తోడ్పాటు న%శీ%దించాలన్నారు. ఏజెంట్లు కౌంటింగ్ హాల్లో సత్ప్రవర్తనతో మెలగాలని, గోప్యతను క్రమశిక్షణను పాటించాలన్నారు. కౌంటింగ్ ఏజెంట్ల పాత్ర బాధ్యతలు భాగస్వా మ్యంపై కనీస అవగాహన ఉండాల న్నారు. కౌంటింగ్ ఏజెంట్లను ఫారం 18 డిక్లరేషన్తో ఆర్ఓ నియమిస్తారన్నారు. ఏజెంట్లకు కనీస వయసు 18 సంవత్సరాలు నిండి, భారతీయ పౌరుడై ఉండాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వ సర్వీసులో కొనసాగుతున్న వారు ఏజెంట్లుగా నియమించుటకు అనర్హులన్నారు.కౌంటింగ్ హాల్లో ఖచ్చితమైన క్రమ శిక్షణ పద్ధతి అమలు కావడంలో ప్రతి ఒక్కరు రిటర్నింగ్ అధికారికి సహకరించాలన్నారు. కౌంటింగ్ ఏజెంట్లు ఎలక్ట్రానిక్ పరికరాలను సెల్ ఫోన్లు హాల్లోనికి తీసుకుని వెళ్లేందుకు అనుమతి లేదన్నారు. 17 సి ఓట్ల అకౌంట్ నకలు ప్రతిని కౌంటింగ్ హాల్లోనికి తీసు కుని వెళ్లవచ్చునన్నారు. ధూమపాన నిషేధాన్ని కచ్చితంగా పాటించాలన్నారు. కౌంటింగ్ టేబుల్ వద్ద కౌంటింగ్ ఏజెంట్ల సీట్లు ఏర్పాట్లు రాజకీయ కేంద్ర, రాష్ట్ర ప్రాంతీయ పార్టీల ప్రాధాన్యత క్రమంలో ఉంటాయన్నారు. గోప్యతకు భంగం వాటిల్లే విధంగా కౌంటింగ్ ఏజెంట్లు వ్యవహరించరాదన్నారు. పోస్టల్ బ్యాలెట్ అనుమతి, తిరస్కరణ అంశాలపై కనీస అవగాహన ఉండాలన్నారు. కౌంటింగ్ ఏజెంట్లు అభ్యర్థుల సమక్షంలోనే స్ట్రాంగ్ రూములు ఓపెన్ చేయడం జరుగు తుందన్నారు. తొలుతగా పోస్టల్ బ్యాలెట్ తదుపరి 8:30 గంటలకు ఈవీఎంలలో నిక్షిప్తమై ఉన్న ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఆరంభ మవుతుందన్నారు కౌంటింగ్ కేంద్రంలో కంట్రోల్ యూనిట్లు పేపర్ సీళ్ళు, ట్యాగులు, కౌంటింగ్ ఏజెంట్లు పరి క్షించు కోవాలన్నారు. పేపర్ సీళ్ళు ట్యాగ్లు సక్రమంగా ఉన్నాయని నిర్ధారించుకున్న తర్వాత మాత్రమే లెక్కింపునకు అనుమతిస్తారన్నారు. కౌంటింగ్ ఏజెంట్లకు పేపరు పెన్సిల్ ఇవ్వడం జరుగుతుందన్నారు. కంట్రోల్ యూనిట్ లో ఫలితాల బటన్ నొక్క గానే ఏ అభ్యర్థికి ఎన్ని ఓట్లు పోలైనది డిస్ప్లే అవుతుందని వాటిని ఏజెంట్లు నమోదు చేసు కోవాలని ఆయన సూచించారు. అభ్యర్థికి ఎన్ని టేబుల్స్ ఉంటే అన్ని టేబుల్స్ కు కౌంటింగ్ ఏజెంట్లను నియమించుకోవచ్చునన్నారు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ఈవీఎంలలో ఓట్ల లెక్కింపు ప్రక్రియపై అవగాహన ఉండాలని రౌండ్ల వారీగా ఫలితాల నివేదికల పై సంతకాలు తప్పనిసరిగా చేయాలని సూచించారు..ఆర్వో ఆదేశాలు అదేపనిగా అతిక్రమించే ఏజెంటును బయటకు పంపించే అధికారం ఆర్వో కు ఉందన్నారు కౌంటింగ్ కొనసాగుతున్న సమ యంలో కౌంటింగ్ హాలునుండి బయటకు వెళుటకు అనుమతిలేదని, తుది ఫలితాలు ప్రకటించిన తర్వాత మాత్రమే హాల్ బయటకు వెళ్లాలన్నారు.

# కౌంటింగ్ కేంద్రాలకు ఈ.వి.ఎమ్ తరలించే దారి మార్గాలు సిద్దం



**రాజానగరం,విశ్వం వాయిస్ న్యూస్‌బీ**
కౌంటింగ్ కేంద్రాల వద్దకు ఈ వి ఎమ్ యూనిట్స్ తీసుకుని రావడం కోసం రూట్ మ్యాప్ సిద్దం చేసినట్లు కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డా కె. మాధవీలత తెలియ చేశారు.శుక్రవారం మధ్యాహ్నం ఎస్పి పి జగదీష్, జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్ భరత్ తో కలిసి నన్నయ్య యూనివర్సిటీ పరిధిలో కౌంటింగ్ హాల్స్, స్ట్రాంగ్ రూమ్ లను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, మొత్తం ఈవిఎమ్ ఓట్లు లెక్కింపు కోసం అసెంబ్లి సిగ్మెంట్ (,పార్లమెంటు) కోసం 98 టేబుల్స్ 116 రౌండ్స్, అసెంబ్లి నియోజక వర్గం కోసం 98 టేబుల్స్ 116 రౌండ్స్ మేరకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ఈటిపీబీఎస్ , పోస్టల్ బ్యాలెట్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. ప్రతి టేబుల్ వద్ద ఒక సూపర్వైజర్, సహాయకులు కౌంటింగ్ ప్రక్రియని మైక్రో అబ్జర్వర్స్ నిశితంగా పరిశీలించడం జరుగుతుందనీ అన్నారు. తగిన గుర్తింపు కార్డులు లేని వారిని నన్నయ్య యూనివర్సిటీ లోకి అనుమతించడం జరగదని, ఆమేరకు స్పష్టమైన ఆదేశాలు జారీచేయడం జరిగిందని తెలిపారు. రాజకీయ పార్టీలు,అభ్యర్థులు తరపున జూన్ 4న ప్రతిపాదించే కౌంటింగ్ ఏజెంట్స్ వివరాలు ఇవ్వమని ఇప్పటికే తెలియ చెయ్యడం జరిగిందన్నారు. వారికీ సంభందిత రిటర్నింగ్ అధికారి ద్వారా గుర్తింపు కార్డులు, అధికారిక లేఖలు, వారి సంతకాలు నిర్ధారణ చేయనున్నట్లు తెలిపారు. రిటర్నింగ్ అధికారి అధ్వర్యంలో కౌంటింగ్ కేంద్రాలలోకి అనుమతించే వారి గుర్తింపు నిర్ధారణ చేసుకున్న తరువాత మాత్రమే అనుమతించాలని భద్రత సిబ్బందికి తగిన సూచనలు చేయాలన్నారు.స్ట్రాంగ్ రూమ్ నుంచి కౌంటింగ్ హాల్ వరకూ వొచ్చే మార్గంలో సీసీ కెమెరాలు మార్గాలను ఎస్పి పరిశీలించారు. ఈ మొత్తం మార్గంలో మేష్ లు ఏర్పాటు చేసి, అత్యంత జాగ్రత్తగా తీసుకుని వచ్చిన ఈ వి ఎమ్ లు తిరిగి స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపరచడం జరుగుతుందనీ తెలిపారు. ఆయా ఈ వి ఎమ్ యూనిట్స్ తీసుకుని వొచ్చే వారికీ నియోజక వర్గాల వారీగా డ్రెస్ కలర్ కోడ్ ఇస్తూ, అసెంబ్లి, పార్లమెంటు వివరాలు ముద్రించనున్నట్లు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ సంభందించి పిజీయం బాక్స్ లను తనిఖీ చేశారు. కలెక్టర్ వెంట ఎస్పి పి జగదీష్, జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్ భరత్, అదనపు ఎస్పీ ఎల్ చెంచు రెడ్డి, ఆర్డీవో చైత్ర వర్షిణి, తదితరులు పాల్గొన్నారు.



## నగర పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ ప్రసాద్ కు పదవీ విరమణ సన్మానం.,



**ఏలేశ్వరం, మే 31, విశ్వం వాయిస్ న్యూస్,,**
ఏలేశ్వరం, స్థానిక నగర పంచాయతీలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తూ పదవి విరమణ పొందిన పి ఎస్ ఎస్ వి ఎస్ ప్రసాద్ ను ఘనంగా సన్మానించారు. నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ కె శివ ప్రసాద్ అధ్యక్షతన శుక్రవారం జరిగిన సన్మాన కార్యక్రమంలో ప్రసాద్, ఆయన సతీమణికి దుశ్శాలువ కప్పి, పూల మాలలు వేసి ఘనంగా సన్మానించి అభినందించారు. పురపాలక సంఘానికి, నగర పంచాయతీకి ప్రసాద్ చేసిన సేవలను ప్రశంసిస్తూ పలువురు సహోద్యోగులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కె శ్రీనివాసరావు, టి పి ఓ జె.డి ఆనంద్ కుమార్, ఎ.ఈ. అనూష, ఆఫీస్ సిబ్బంది, వార్డు సెక్రటరీలు పాల్గొన్నారు.

## చింతూరు లో నూతనంగా మత్యకారుల యూనియన్ ఎన్నిక.



**చింతూరు విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలంలోని స్థానికంగా శబరిపై నివసిస్తున్న జాలరులు నూతనంగా శబరి మత్యకర యూనియన్ ని ఇవాళ ఏర్పాటు చేసుకున్నారు. అధ్యక్షుడిగా యర్రం శ్రీను,కార్యదర్శి గా నూకరాజు,ఉప అధ్యక్షులుగా మరిడియ్య, కోశాధికారి గా గూడెం మహేష్,సహాయ కార్యదర్శి గా హరికృష్ణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. యూనియన్ ఏర్పాటు చేసుకోవడానికి ముఖ్యకారణం సంవత్సరం లో కేవలం ఒక నెల నుండి రెండు నెలలు మాత్రమే మంచి చేపల వేట జరిగే సమయం.అలాంటి వేట సమయం అప్పుడు ఇక్కడే నివాసం ఉంటున్న వాళ్ళకంటే వేరే ఊరుల్లో నివాసం వుండే పడవలు కూడా అధికమొత్తం లో రావడం వలన స్థానికంగా ఉన్న వాళ్ళకే ముందు వేట చేసేటట్లు క్రమసంఖ్య లో ఎటువంటి గొడవలు జరగకుండా ఉండటం అని అధ్యక్షులు తెలియజేశారు..

## ఘనంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కు వీడ్కోలు




**చింతూరు విశ్వం వాయిస్ న్యూస్‌బీం**

తూరులో మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా

బాధ్యతలు నిర్వహించి శుక్రవారం పదవీ విరమణ పొందారు. ఆయన రవాణా శాఖలో ముప్పై నాలుగు ఏళ్ళ సుదీర్ఘ కాలం వివిధ పదోన్నతులు పొంది తమ అత్యున్నత సేవలను ప్రభుత్వానికి , ప్రజలకు అందించి ఎన్నో మన్ననలు పొందారు. ఈ సందర్భంగా రవాణా శాఖ యూనిట్ ఆఫీసు, రంపచోడవరం నందు ఆయన పదవీ విరమణ సత్కార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి గా విచ్చేసిన జిల్లా రవాణా శాఖ అధికారి ఎస్. లీలాప్రసాద్ పదవీ విరమణ పొందిన పులి ఆనంద రావు శాలువ కప్పి సత్కరించి,అభినందించారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ ఆర్. రాజేష్ కుమార్ , చింతూరు అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్స్ ఎస్. జగదీష్ బాబు, శ్రీమతి ఎస్. శ్వేత సాయి, వి. సత్యనారాయణ చౌదరి పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమం లో రవాణా శాఖ లో వివిధ ఆఫీసులలో విధి నిర్వహణ చేస్తున్న ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన సహుద్యోగులు, ఆనంద రావు కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకంలో మెనూ పాటించాలి



**కరప, విశ్వంవాయిస్ న్యూస్:**
ప్రభుత్వ పాఠశాలల్లో అమల అవుతున్న మధ్యాహ్నభోజన పథకంలో నిర్వహకులు మెనూ పాటించాలని ఎంఈఓలు కె. బుల్లికృష్ణవేణి, పి. సత్యనారాయణలు సూచించారు. మండల కేంద్రం కరప నక్కా సూర్యనారాయణమూర్తి జెడ్పీ ఉన్నతపాఠశాలలో శుక్రవారం మండల ప్రాధమిక, ప్రాధమికోన్నత, ఉన్నతపాఠశాలలతో పాటు రూరల్ మండలం ఒక పాఠశాల, కాకినాడ అర్బన్ రెండు పాఠశాలల నుంచి వచ్చిన కుక్ కమ్ హెల్పర్స్(సీసీహెచ్) ఏర్పాటుచేసిన శిక్షణా కార్యక్రమంలో వారు మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమలుచేస్తున్న మధ్యాహ్న భోజనపథకంలో ప్రతిరోజూ నిర్దేశించిన మెనూ ప్రకారం వంటలు రుచికరంగా చేయాలని పేర్కొన్నారు. శిక్షణ అనంతరం సీసీహెచ్ లను రోజువారీ మెనూ ప్రకారం టీములుగా విభజించి వారితో వంటల పోటీలు నిర్వహించారు. కరప హెచ్ఎం కె. స్వర్ణరాణి, కాకినాడ అర్బన్, కాకినాడరూరల్ మండల విద్యాశాఖాధికారులు కె.వెంకటేశ్వరరావు, సీహెచ్ రవి, ఎన్. ఏసుదాసు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ మండపేట నుండి ఆలమూరుకు వస్తుండగా బొలెరో,ట్రాక్టర్ ఎదురెదురుగా ఢీ కొనడంతో ప్రమాదంలో ఇద్దరు మత్స్యకారులు మృతి



**కొత్తపేట ఆలమూరు మే 31. విశ్వం వాయిస్ న్యూస్.**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలం జొన్నాడ - మండపేట ఆర్ అండ్ బి రోడ్డుపై గుమ్మిలేరు సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆలమూరుకు చెందిన ఇద్దరు మత్స్యకారులు సంఘటన స్థలంలోనే మృతి చెందగా ఒకరికి తీవ్ర గాయాలైనట్లు ఆలమూరు ఎస్సై ఎల్ శ్రీను నాయక్ తెలిపారు.విషయం తెలుసుకున్న ఎస్సై హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదంపై దర్యాప్తు చేపట్టారు.ఆయన తెలిపిన వివరాలు ప్రకారం ఆలమూరు గ్రామానికి చెందిన లంకె సూరిబాబు(49), వనమాడి సాయిబాబు(62) మరికొందరు మత్స్యకారులతో కలిసి బొలెరో వాహనంలో తుంగపాడు చెరువులో చేపల వేటకు వెళ్ళుచుండగా స్థానిక జయలక్ష్మి రైస్ మిల్ సమీపంలో పౌర సరఫరాల శాఖకు చెందిన ట్రాక్టర్ మండపేట నుండి ఆలమూరుకు వస్తుండగా బొలెరో, ట్రాక్టర్ ఎదురెదురుగా ఢీ కొనడంతో బొలెరో తొట్టెలో ఉన్న సూరిబాబు,సాయిబాబు సంఘటన స్థలంలోనే మృతి చెందగా డ్రైవర్ పక్కన కూర్చున్న మరో వ్యక్తికి తీవ్ర గాయాలవ్వగా మరికొందరికి స్వల్ప గాయాలు అయినట్లు ఆయన తెలిపారు. క్షతగాత్రులను స్థానిక ఆసుపత్రికి తరలించగా, మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీను నాయక్ తెలిపారు.



## ఆన్ లైన్ ఓపి తో రోగులు తీవ్ర ఇబ్బందులు

### గంటల తరబడి ఎండలో పడిగాపులు..

**కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్**
కాకినాడ, సామర్లకోట ప్రభుత్వాసుపత్రిలలో వైద్యం నిమిత్తం వచ్చే రోగులకు ఆన్ లైన్ ఓపి తో తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది.వైద్యం కన్నా ఒపి కోసం ఆన్లైన్ కే ఎక్కువ సమయం వెచ్చించాల్సి పరిస్థితి నెలకొంది.అనేక సమస్యలతో ఆసుపత్రికి వచ్చిన రోగులకు ఆన్లైన్ పేరుతో గంటను తరబడి సామర్లకోట కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ఎండలోనే నిలుచుని ఉంటున్నారు.అసలు కన్నా



కొసరే ఎక్కువ అయిపోతుంది అని పేషెంట్లు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు.ఇది ఇలా ఉంటే ఆన్లైన్ చేసినప్పుడు ఫోన్ నెంబర్ కు ఓటిపి వస్తుందని ఫోన్ విధిగా ఆసుపత్రికి తెచ్చుకోవాలని చెబుతున్నారు.ఈ నేపథ్యంలో చాలామంది వృద్ధులు వద్ద ఫోను వాడే సామర్థ్యం ఉండట్లేదు. ఎక్కడో ఉన్న వాళ్ళ బంధువుల ఫోన్ నెంబర్లకు వచ్చిన ఓటీపీలను అడిగి చెబుతూ ఉండటం వల్ల మరికొంత ఆలస్యం అవుతుంది.రోగులు సమస్యలు వెంటనే పరిష్కరించేలా ఆసుపత్రి అధికారులు చర్యలు తీసుకోవాలని రోగులు కోరుతున్నారు.

## ఎస్ఎఫ్ఐ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు జయప్రదం చేయండి.



**కాకినాడసిటీ :విశ్వం వాయిస్ న్యూస్**
భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర విద్యావైజ్ఞానిక శిక్షణ తరగతులు శ్రీకాకుళం జిల్లాలో జూన్ 8 నుండి 15వ తేదీ వరకు జరుగుతున్నాయి. వీటిని జయప్రదం చేయాలని కాకినాడ సుందరయ్య భవన్లో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి. వరహాలు, ఎం గంగా సూరిబాబు సంయుక్తంగా మాట్లాడుతూ అధ్యయనం ,పోరాటం లక్ష్యాలతో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ 1970లో ఏర్పాటయి విద్యారంగ సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా అనేక పోరాటాలు చేస్తూ విద్యార్థుల తరపున నిలబడి వారు హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తుందని, విద్యారంగానికి హానికరమైన ఎన్ ఈ పి కి వ్యతిరేకంగా దశలవారి పోరాటం చేస్తున్నామని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలని అందరికీ ఉచితంగా విద్యను అందించాలని ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని అన్నారు. శ్రీకాకుళం జిల్లాలో జరుగుతున్న రాష్ట్ర విద్యావైజ్ఞానిక శిక్షణ తరగతులను జయప్రదానికి జిల్లా ఉన్న ఎస్ఎఫ్ఐ నాయకులు, కార్యకర్తలు విద్యార్థులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జి. శ్రీకాంత్, జిల్లా సహాయ కార్యదర్శి ఏ. వాసుదేవ్, జిల్లా కమిటీ సభ్యులు సాహిత్, గోపాలకృష్ణ, సిద్ధు, లోవరాజు, వెంకటేశ్, అరుణ్ కుమార్, చిన్ని వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు హాజరైయ్యారు

## రవాణా చార్జీల మిగిలి కొరకు హమాలి కూలీల ఉపాధిపై వేటు తగదు

**మండల లెవెల్స్ స్టాక్ పాయింట్స్ స్టోర్లను (ఏంఎల్ ఎస్ ) యధావిధిగా కొనసాగించాలిలి.**

**-ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ డిమాండ**

**కాకినాడసిటీ :విశ్వం వాయిస్ న్యూస్**
రెక్కాడితేనే గాని డొక్క నిండని కార్మి కులు హమాలీ కార్మికులు. వారికి బరువులు మోయడం తప్ప రాజకీయాలు చేతకాదు. వారికి నెల జీతాలు రావు,అధికంగా బరువులు మోయడంతో తొందరగా అనారోగ్యానికి గురైన కార్మికులు హమాలి కూలీలు. ఏ ప్రభుత్వం అధికారంలో లేని సమయంలో, ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో రవాణా చార్జీలు మిగిలి కొరకు హమాలీ కార్మికుల ఉపాధిపై రేటు తగదని ఏఐటి యుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ డిమాండ్ చేస్తూ పత్రిక ప్రకటన చేశారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో కాకినాడ, పిఠాపురం, గొల్లప్రోలు, తుని, జగ్గంపేట, దివిలి, వేలంగి ప్రాంతాలలో మండల లెవెల్స్ స్టాక్ పాయింట్స్ స్టోర్లు ఉన్నాయని, వీటిని నమ్ముకుని సుమారు 200 పైనే హమాలీ కార్మికుల వారి జీవన ఉపాధి కొనసాగిస్తున్నారని ప్రసాద్ అన్నారు. రవాణా చార్జీల మిగల కొరకు గొల్లప్రోలు, దివిలి ప్రాంతాల్లో కొనసాగుతున్న స్టోర్ పాయింట్లను కాకినాడలో కొన్ని జగ్గంపేటలో కొన్ని పాయింట్స్ కలపడంతో హమాలి కార్మికులకు ఉపాధి కోల్పోయే పరిస్థితి వస్తుందని ఆయన అన్నారు. ఈ మండల లెవెల్ స్టాక్ పాయింట్స్ ను యధావిధిగా కొనసాగించాలని ఈనెల 23వ తేదీ నుండి హమాలీ కార్మికులు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సివిల్ సప్లై హమాలీ కార్మికుల ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో తాత్కాలికంగా పనులు నిలుపుదల చేసి స్టాక్ పాయింట్ల వద్ద ఆందోళనలు చేస్తున్నారని, ఆందోళన చేస్తున్న ఇప్పటికీ సమస్యను పరిష్కరించకుండా అధికారులు మొండు వైఖరి ప్రదర్శిస్తున్నారని, హమాలీ కార్మికులకు భంగం కలిగిస్తే సహించేదే లేదని,ఇప్పటికైనా ఎన్నికల ప్రత్యేక అధికారులు చొరవ చూపి హమాలి మండల లెవెల్ స్టాగ్ పాయింట్స్ ను యధావిధిగా కొనసాగించి, కార్మిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, లేకుంటే ఈ ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని, ఒక్క స్టాక్ పాయింట్ నుండి కూడా సరుకు బయటకు రానివ్వకుండా ఉద్యమాన్ని చేపడతామన్నారు. ఇప్పటికే హమాలీ, భవనిర్మాణ కూలీలకు పనులు లేక పనులు కొరకు అర్బన్, గ్రామీణ ప్రాంతాలను సైతం ఖాళీ చేస్తూ పనులు కొరకు వలసలు వెళుతున్నారని దీనికి కారణం ఇలాంటి అధికారుల మొండివైఖరులని, ఈ విధానాల ఇప్పటికైనా మానుకోవాలని ప్రసాద్ హెచ్చరించారు.



## రోటరీక్లబ్ సహకారంతో విద్యార్థినికి సైకిల్ పంపిణీ



**కరప, విశ్వం వాయిస్ న్యూస్**
:రోటరీ క్లబ్ సహకారంతో వేళంగిలోని మెర్లాస్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న గంధం ఝాన్సీ సత్యశ్రీకు శుక్రవారం శాకా శ్రీనివాస్, కరపమాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు లేడీస్ సైకిల్ పంపిణీ చేశారు. విద్యార్థినికి చదువుపట్ల ఉన్నశ్రద్ధ, కుటుంబపరిస్థితి గురించి కాకినాడ రోటరీక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గోపు కాశీవిశ్వనాథ్, అరిగెల బాబీలకు వారు వివరించారు. వెంటనే స్పందించి బాదం జయరామ్ గోపాల్ ద్వారా లేడీస్ సైకిలు అందించిన రోటరీ క్లబ్ అధ్యక్షకార్యదర్శులకు శాకా శ్రీనివాస్, కరపమాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ద్రాక్షారామ స్వాతంత్ర్య సమరయోధురాలు వర్ధంతి



**విశ్వం వాయిస్ రామచంద్రపురం నియోజకవర్గం.**
ద్రాక్షారామ స్వాతంత్ర్య సమరయోధురాలు. సమాజ సేవకురాలు దువ్వూరి సుబ్బమ్మ 60 వ వర్ధంతి సందర్భంగా ద్రాక్షారామలో ఆమె చిత్ర పటానికి నియోజకవర్గం మైనార్టీ బీసీ సంఘం అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం యాట్ల మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని జైలు కెళ్ళిన తొలి ఆంధ్ర మహిళ.ద్రాక్షారామ లో పుట్టి బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన సుబ్బమ్మ స్త్రీ జనోద్ధరణకు కృషి చేస్తూనే సహాయ నిరాకరణోద్యమం,ఉప్పు సత్యాగ్రహం,క్విట్ ఇండియా ఉద్యమాల్లో ఆమె చురుకుగా పాల్గొన్నారు.రాజమండ్రిలో స్త్రీలకు విద్య నేర్పించడం కోసం పాఠశాల,వసతిని ఏర్పాటు చేసారు.కాకినాడ లో 1923లో జరిగిన స్వాతంత్రోద్యమ సభలో పాల్గొని అనర్గళంగా మాట్లాడింది.ఆమె ప్రసంగించే ఉపన్యాసం చాలా దూరం వినిపించేది. సుబ్బమ్మ చేసిన సేవలకు గాను దేశ భాంధవి అనే బిరుదు ఇచ్చారని తెలిపారు.స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన పోరాట యోధులు చాలా మంది ఉన్నారని.వారిలో కొంతమందికి గుర్తింపు లేదని అటువంటి వారందరిని గుర్తించి జయంతి,వర్ధంతి కార్యక్రమాలు నిరంతరంగా నిర్వహిస్తానని యాట్ల తెలిపారు.ఈ కార్యక్రమంలో గంపల వెంకట సోమరాజు,మేడి శెట్టి శ్రీనివాస్,మందాల సత్యనారాయణ, ముద్రగడ శ్రీను,హైదర్ అబ్బాస్,మొహమ్మద్ బాబులు,కొప్పిశెట్టి కొండబాబు కొండా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గోలకోటి నితిన్ ధనుంజయ కుమార్ ఈసెట్ లో ఏపీలో స్టేట్ మూడవ ర్యాంక్, తెలంగాణ లో నాల్గవ ర్యాంక్ కాంతి భారతి యాజమాన్యం అభినందనలు



**కొత్తపేట మే 31. విశ్వం వాయిస్ న్యూస్**
.మండల పరిధిలోని మోడెకుర్రు గ్రామానికి చెందిన మా కాంతిభారతి పూర్వ విద్యార్థి గోలకోటి నితిన్ ధనుంజయ కుమార్ రైతు కుటుంబంలో పుట్టి, ఈసెట్లో ఏపీలో స్టేట్ మూడవ ర్యాంక్, తెలంగాణ లో నాల్గవ ర్యాంక్ సాధించాడు. నర్సరీ నుండి పదవ తరగతి వరకు మా స్కూల్ నందు చదివిన నితిన్ కు కాంతి భారతి విద్యాసంస్థల డైరెక్టర్ తోట సత్యవాణి ,కందికట్ల శ్రీనివాసరావు, డి వై వి శేఖర్ సిహెచ్ సత్యనారాయణ తదితరులు అభినందించారు.

## కొత్తపేట నియోజకవర్గానికే గర్వకారణం బహుముఖ ప్రజ్ఞాశాలి సుబ్బారావుకు చిర్ల జగ్గిరెడ్డి అభినందనలు



**కొత్తపేట రావులపాలెం మే 31 విశ్వం వాయిస్ న్యూస్.**
డాక్టరేట్ రావడం నియోజకవర్గానికే గర్వకారణంపులుసు వీర వెంకట సత్య సుబ్బారావుకు అమెరికాకు చెందిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ (జీ.హెచ్.పీ.యూ) గౌరవ డాక్టరేట్ భారత కళారత్న అవార్డులు ఇచ్చి గౌరవించడం కొత్తపేట నియోజకవర్గానికే గర్వకారణం అని వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డి అన్నారు.రావులపాలెం మండలం గోపాలపురంలో స్వగృహం నందు ఆయన మాట్లాడుతూ ఒక ప్రైవేట్ కళాశాలలో అధ్యాపకులుగా, కవిగా,రచయితగా,నాటక కళాకారుడిగా,పాత్రికేయుడిగా సుబ్బారావు అందరికీ సూపరిచితులు అని, ఆయనకు ప్రతిష్టాత్మక అవార్డు రావడం నియోజకవర్గానికే గర్వకారణం అని చిర్ల కొనియాడారు.ఈ మేరకు శుక్రవారం ఆయన అందుకున్న ధృవ పత్రాలు మెడల్ లను చిర్ల పరిశీలించి సుబ్బారావును దుశ్శాలువాతో సత్కరించారు సుబ్బారావు ఇంకా ఇంకా ఉన్నత శిఖరాలు ఎన్నో చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట ఎంపీపీ మార్గన గంగాధర్, సీనియర్ పాత్రికేయులు జగతా శ్రీరామచంద్రమూర్తి రాంబాబు, వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సఖినేటి వాకులరాజు,కొల్లి శ్యాంసన్, బొక్కా లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్లకు 5,500 చెల్లించాలి,,



**ఏలేశ్వరం, మే 31, విశ్వం వాయిస్ న్యూస్,,**
ఏలేశ్వరం: బలవంతంగా రాజీనామా చేయించిన వాలంటీర్లకు 25,500 రూపాయలను వైసిపి కాకినాడ ఎంపీ, ప్రత్తిపాడు ఎమ్మెల్యే అభ్యర్థులు వెంటనే చెల్లించాలని కౌన్సిలర్ అలమండ చలమయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలో 80 మంది వాలంటీర్లను వైకాపా నేతలు రాజీనామా చేయించారన్నారు. ఈ సందర్భంగా వాలంటీర్లకు రెండు నెలల జీతం 10,500 రూపాయలు నాయకుల ఇస్తానన్న పదివేల రూపాయలతో పాటు, బోనస్ 5000 తో కలిపి 25,500 రూపాయలను వెంటనే చెల్లించి వారి కుటుంబాలను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## జిఎస్ఎల్ ఆసుపత్రుల్లో ఉచిత చికిత్సలు




**రాజానగరం,విశ్వం వాయిస్ న్యూస్:**
జిఎస్ఎల్ హాస్పిటల్స్ లో 2024 జూన్ 1 వతేదీ నుంచి జులై 1 వతేదీ వరకూ ఉచిత వైద్యసేవలు అందచేస్తున్నా మని సంస్థల చీఫ్ మెంటార్ డాక్టర్ గన్ని భాస్కరరావు ఒక ప్రకటనలో తెలియచేశారు. డాక్టర్స్ డే జులై 1 వ తేదీన జిఎస్ఎల్ మెడికల్ కాలేజి ప్రారంభించి 20 వత్సరాలైంది. ఇంతకాలమూ ఆదరించి ముందుకి నడిపిస్తున్న ప్రజలకు కృతజ్ఞతా పూర్వకంగా నెలరోజుల పాటు అన్ని రకాల ట్రీట్మెంట్లు, మెడికల్ ప్రొసీజర్లు, సర్జరీలు ఉచితంగా చేస్తామని వివరించారు. ఈ నెలరోజులూ మెడికల్ టెస్టులు, ఇన్వెస్టిగేషన్ల ఫీజుల్లో 50 శాతం తగ్గించామన్నారు. మందులు పేషెంట్లే కొనుక్కోవలసి వుంటుందన్నారు.తమ సంస్థలోని రాజానగరం జిఎస్ఎల్ మెడికల్ కాలేజి హాస్పిటల్, రాజమండ్రిలోని జిఎస్ఎల్ స్వతంత్రహాస్పిటల్, జిఎస్ఎల్ కేన్సర్ హాస్పిటల్ లో ఫ్రీ ట్రీట్మెంట్లు, డిస్కౌంట్ పై వైద్య పరీక్షలు జరుగుతాయని వివరించారు. ఆరోగ్యశ్రీ పరిధిలో వున్నవారికి యధావిధిగా ఉచిత వైద్యం అందుతుందని ఆరోగ్యశ్రీ వర్తించని వారు తమ నెలరోజుల ఉచిత, రాయితీలపై వైద్యచికిత్సలు పొందవచ్చని డాక్టర్ గన్ని భాస్కరరావు వివరించారు.

## ఘనంగా ప్రజాపత్రిక 97వ వార్షికోత్సవం.


### - జర్నలిస్టు మాగాపుకు చిరు సత్కారం.




**కోరుకొండ విశ్వం వాయస్ న్యూస్:**
ఉభయగోదావరి జిల్లాలతో పాటు ప్రముఖ పట్టణవాసులకు నిరంతరం అనేక ఆసక్తికర వార్తలతో వెలువడుతున్న" ప్రజా పత్రిక" 97వ వార్షికోత్సవం రాజకీయ విద్యావేత్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం రాజమహేంద్రవరం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఉన్న ఆదిత్య డిగ్రీ కళాశాలలో ప్రజాపత్రిక 97వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక సంచిక ప్రముఖుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ప్రజా పత్రిక ఎడిటర్ దేవి సుదర్శన్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ప్రముఖుల చేతుల మీదుగా అందరికీ ఉపయోగపడే ముఖ్య సమాచారంతో ప్రత్యేక సంచికను ఆవిష్కరించడం ఆయన నైజం. శుక్రవారం ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వివిధ కేటగిరీల్లో కొద్దిమంది ప్రముఖులకు చిరు సత్కారం చేయడం ఆనవాయితీగా వస్తుంది. కోరుకొండ మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్టు మాగాపు వెంకటరమణ, రాజమహేంద్రవరం సీనియర్ జర్నలిస్టు రాఘవరావు, తదితరులను రాజమహేంద్రవరం మాజీ పార్లమెంట్ సభ్యులు రాజకీయ కోవిదుడు ఉండవల్లి అరుణ్ కుమార్, ఆదిత్య గంగిరెడ్డి తదితరుల చేతుల మీదుగా పూల మాలవేసి సాల్వో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ, ఉపాధ్యాయ, స్వచ్ఛంద సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలో టి.కే కు డాక్టరేట్ రావడం చాలా సంతోషం

### - విశ్వేశ్వరరెడ్డిని సత్కరించిన గూడూరి దంపతులు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
గోదావరి పరిరక్షణ సమితి అధ్యక్షులు డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డికి బ్రిటిష్ నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ క్వీన్ మేరీ వారు సామాజిక సేవలో హానరరీ డాక్టరేట్ ఇచ్చిన సందర్భంగా శుక్రవారం ఉదయం రాజమహేంద్రి జూనియర్ డిగ్రీ కళాశాలలో టీ.కే విశ్వేశ్వర రెడ్డి ఛాంబర్ లో రాజమహేంద్రవరం వైఎస్ఆర్సీపీ పార్లమెంట్ అభ్యర్థి గూడూరి శ్రీనివాస్,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ లీగల్ సెల్ సెక్రెటరీ గూడూరి రాధిక ఆయనకు సాలువ కప్పి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ సామాజిక బాధ్యతతో సేవ చేసిన టి.కే.విశ్వేశ్వర రెడ్డికి ఈ హానరరీ డాక్టరేట్ అందుకోవడంచాలా సంతోషంగా ఉందని, ఏ పదవి లేకపోయినా ఎంతోమంది పేదవారికి ప్రజలకు సేవ చేసినందుకు ఈ గుర్తింపు ఆయనకు లభించిందని గూడూరి అన్నారు.

## మైనర్ బాల బాలికలకు వాహనాలు నడిపే అవకాశం ఇవ్వడం చట్టరీత్యా తప్పు

### - 2పట్టణ పోలీస్ స్టేషన్ లో మైనర్లకు,కుటుంబ పెద్దలకు కౌన్సిలింగ్

### - సౌత్ జోన్ డీఎస్పీ, 2 టౌన్ ఇన్స్పెక్టర్




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
తూర్పుగోదావరి జిల్లా ఎస్పి పి. జగదీష్ ఆదేశాల మేరకు గత మూడు రోజులుగా ద్విచక్ర వాహనాలు నడిపేటటువంటి మైనర్లపై డ్రైవ్ చేయడం జరిగింది. రాజమహేంద్రవరం రెండవ పట్టణ శాంతి భద్రతల పోలీస్ స్టేషన్ పరిధిలో గత మూడు రోజులుగా మొత్తం 30 మంది మైనర్లు ద్విచక్ర వాహనాలు నడుపుతుండగా పట్టుకోవడం జరిగింది. ఈరోజు రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద సౌత్ జొన్ డీఎస్పీ ఎం. అంబికా ప్రసాద్, రాజమహేంద్రవరం టూ టౌన్ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వి. శ్రీనివాస రావులు సదరు మైనర్ డ్రైవర్లకు మరియు వారి తల్లిదండ్రులు, కుటుంబ పెద్దలు మరియు వారి సంరక్షకులకు కౌన్సిలింగ్ నిర్వహించి, రోడ్డు భద్రత నియ మాలు గురించి అవగాహన కల్పించడం జరిగింది. డ్రైవింగ్ లైసెన్సు లేనివారికి వాహనాన్ని ఇచ్చి డ్రైవింగ్ చేయించడానికి కారణం కాకూడదని పెద్దలకు చెప్పడం జరిగింది. మొత్తం 30 ద్విచక్ర వాహనాలకు రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ వారు మొత్తంగా 16 వేల రూపాయలను ఈ-చలాన్ రూపంలో వాహన యజమానులకు జరిమానాలను విధించడం జరిగింది.ఈ సంధర్భంగా అంబికా ప్రసాద్ మాట్లాడుతూ అధీకృత లైసెన్స్ లేని వారు వాహనాన్ని నడపడం తద్వారా ఏదైనా ప్రమాదానికి గురి అయితే అతని కుటుంబం మరియు దాని ద్వారా గాయాలపాయలైన వారు లేదా చనిపోయిన వారి కుటుంబాలు రోడ్డున పడతాయి. ఇది ఎవరికి అభిలషణీయం కాదు.మోటార్ వాహనాలు ఇచ్చి మైనర్లు డ్రైవింగ్ చేయడానికి కారణమైనటువంటి వాహన యజమాని లేదా వాహన ఇంచార్జ్ లు మోటార్ వాహనాల చట్టం ప్రకారం శిక్షకు అర్హులు అవుతారు అని హెచ్చరించారు.




## స్ట్రాంగ్ రూమ్ లను సందర్శించిన ఆర్వో

**కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్**
కాకినాడ సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జే. వెంకటరావు శుక్రవారం స్ట్రాంగ్ రూమ్ లను సందర్శించారు. రోజువారీ తనిఖీలలో భాగంగా స్థానిక జేఎన్టీయూకే ఆవరణలోని స్ట్రాంగ్ రూమ్ భద్రతను ఆయన పర్యవేక్షించారు. అక్కడి సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. అనంతరం కౌంటింగ్ సెంటర్ ను కూడా సందర్శించారు. అక్కడ







చేపట్టాల్సిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆర్వో మాట్లాడుతూ స్ట్రాంగ్ రూమ్ ల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశామన్నారు. నిరంతరం సీసీ కెమెరాలు నిఘా కూడా ఉంటుందన్నారు. భద్రతను నిరంతరం పర్యవేక్షించేందుకు ఇద్దరు గెజిటెడ్ అధికారులను కూడా నియమించామన్నారు. ఆయన వెంట పలువురు ఎన్నికల అధికారులు,సిబ్బంది ఉన్నారు

## వర్షా కాలం వ్యాధుల పై అవగాహన కల్పించాలి

### ఎంపిడిఓ కృష్ణ మోహన్



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :**
అల్లవరం ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ ఏ ఎన్ ఎం లు, మహిళా పోలీస్ లు వ్యవసాయ, ఉద్యాన వన, పశు సంవర్ధక, మత్స్య సహాయకుల కు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభం అవుతున్నందున ఏ ఎన్ ఎం లో వర్షా కాలంలో సంభవించే సీజనల్ వ్యాధులు నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించాలని, కాచి చల్లార్చి న నీరు త్రాగడం,కుళ్లిన మాంసం, చేపలు వంటివి తినరాదని, వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలనే జాగ్రత్తలు గురించి చెప్పాలనోశించారుమే 31 పొగాకు వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని పురుష సచివాలయం సిబ్బంది తో పొగాకు ఉత్పత్తులు వాడమని ప్రతిజ్ఞ చేయించారు మత్స్యకారుల కు వేట నిషేధం సమయానికి ప్రభుత్వం ఇచ్చే నష్ట పరిహారం అర్హులు అందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని మత్స్య సహాయకులు ను ఆదేశించారు ఓడలరేవు సముద్ర తీరానికి ఆదివారాలు వచ్చే మహిళా పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా విజిబుల్ పోలీసింగ్ చేయాలని మహిళా పోలీసులను ఆదేశించారు. రైతులకు విత్తన శుద్ధి, మొలక పరీక్ష ల పై అవగాహన కల్పించాలని వ్యవసాయ సహాయకులు ను ఆదేశించారు.జూన్ 1 న డోర్ టు డోర్ పింఛన్ల పంపిణీ లో అందరూ పాల్గొని మొదటి రోజే అత్యధిక శాతం పింఛన్లు పంపిణీ చేయాలన్నారు.ఈ సమావేశంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది సుబ్బ లక్ష్మి, ప్రశాంత్ కుమార్,సచివాలయం ఉద్యోగులు శైలజ, రాజ్య లక్ష్మి, రాము, ఇందిర, షేక్ బిలాల్, రమేష్ బాబు తదతరులు పాల్గొన్నారు.




## కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్ పదవీ విరమణ

### - అధికారికి పదవి విరమణ వరం లాంటిది

### - డీఆర్ఓ తిప్పే నాయక్

**కాకినాడసిటీ :విశ్వం వాయిస్ న్యూస్**
సుదీర్ఘ ఉద్యోగ సర్వీసులో పనిచేసి పదవీ విరమణ చేయడం ఒక వరం లాంటిదని కాకినాడ జిల్లా రెవెన్యూ అధికారి డాక్టర్ డి తిప్పే నాయక్ అన్నారు. సుమారు 37 ఏళ్ల పాటు రెవెన్యూ శాఖలో వివిధ హెూదాల్లో పనిచేసి పదవీ విరమణ చేస్తున్న జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పరిపాలన అధికారి పొన్నమండ శ్రీనివాసరావు అభినందన, సత్కార కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని వివేకానంద హాలులో ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా హాజరైన డిఆర్ఓ తిప్పే నాయక్ మాట్లాడుతూ ఉద్యోగి చేరిన నాటి నుండి అధికారిగా ఎదిగే క్రమంలో ఎన్నో ఒడిదుడుకులు ఉంటాయని అయినా వాటిని ఎదుర్కొని జయించి ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ఎన్నుకోవాలన్నారు. ప్రతీ ఉద్యోగి ప్రజలకు సేవ చేయడమే ఒక బాధ్యతగా ఉండాలన్నారు. అనంతరం పొన్నమండను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా పొన్నమండ మాట్లాడుతూ తాను 1987లో అడ్డతీగలలో టైపిస్ట్ ఉద్యోగంతో ప్రారంభించానని అలా అంచలంచలుగా పదోన్నతి తీసుకుంటూ తహశీల్దార్ స్థాయికి రావడం ఆనందంగా ఉందన్నారు. మంచి ఆశయాలు కలిగిన కుటుంబం నుంచి వచ్చానని అందుకే ప్రజలకు సేవ చేయడం తనకు ఇష్టమన్నారు. తన శేష జీవితం భార్య, పిల్లలు మనవళ్ళతో గడపాలని, అలాగే తనకున్న పొలంలో వ్యవసాయం చేసుకుంటూ మిగిలిన కాలాన్ని సద్వినియోగం చేసుకుంటానని పొన్నమండ చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు పితాని త్రినాధరావు, కార్యాలయం సిబ్బంది దుర్గాప్రసాద్, సుధారాణి, యమున తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సోషల్ వెల్ఫేర్ సూపర్డెంట్ కు వీడ్కోలు..






**అమలాపురం విశ్వం వాయిస్ న్యూస్:**
అంబేద్కర్ కోనసీమ జిల్లా సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ లో సూపర్డెంట్ గా బాధ్యతలు నిర్వహించి శుక్రవారం సత్యవాడ నాగేంద్ర ప్రసాద్ పదవీ విరమణ పొందారు. ఆయన సాంఘిక సంక్షేమ శాఖ లో ముప్పై ఒక్క సంవత్సరాల సుదీర్ఘ కాలంలో జూనియర్ అసిస్టెంట్ గా మొదలయ్యి వివిధ దోన్నతులు పొంది, పదకొండు బెస్ట్ వర్కర్ అవార్డు లు కలెక్టర్ లు, మంత్రులు చేతులు మీదగా స్వీకరించి తమ అత్యున్నత సేవలను ప్రభుత్వానికి , ప్రజలకు అందించి ఎన్నో మన్ననలు పొందారు. ఈ సందర్భంగా సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ యూనిట్, ఆఫీసు సిబ్బంది , అమలాపురం లో సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆఫీస్ వద్ద ఆయన పదవీ విరమణ సత్కార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి గా విచ్చేసిన జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారిణి పి జ్యోతిలక్ష్మి పదవీ విరమణ పొందిన సత్యవాడ నాగేంద్ర ప్రసాద్ దంపతులకు శాలువ కప్పి ఘనంగా సత్కరించి,అభినందించారు.పలువురు అధికారులు,సిబ్బంది మాట్లాడుతూ నాగేంద్ర ప్రసాద్ చాలా సౌమ్యుడు, వృత్తి రీత్యా నిబద్ధత కలిగిన మంచి మనిషి రిటైర్మెంట్ ద్వారా మా నుండి దూరం అవ్వడం చాలా బాధగా ఉందని, ఆయన మిగిలిన శేష జీవితాన్ని సుఖ సంతోషాలతో గడపాలని కోరుతూ ప్రసాద్ ని ఘనంగా సత్కరించారు .ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ కొండేపూడి సుబ్బారావు,జి. గీతాంజలి సీనియర్ అసిస్టెంట్,సీనియర్ అసిస్టెంట్ డి వరప్రసాద్, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎస్ సత్యనారాయణ, ఆఫీసు సిబ్బంది,ప్రసాద్ కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు పాల్గొన్నారు.

## జూన్ 1న సామాజిక భద్రత పెన్షన్ల చెల్లింపుకు చర్యలు

### - దివ్యాంగులు,అనారోగ్య కారణాల రీత్యా బెడ్ రీడన్, సైనిక కుటుంబాల తదితర ప్రత్యేక కేటగిరిలకు చెందిన వారికి ఇంటి వద్దనే పంపిణీ

### - కలెక్టర్ కే. మాధవీలత



**రాజమహేంద్రవరం, విశ్వం బాయ్స్ న్యూస్:**
జూన్ 1వ తేదీన సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కోసం అధికార యంత్రాంగం సమగ్రమైన ఏర్పాట్లను చెయ్యడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా కే. మాధవీలత శుక్రవారం ఒక ప్రకటనలో తెలియ చేశారు.ఈ సందర్భంగా కలెక్టరు డా కే. మాధవీలత మాట్లాడుతూ తూర్పు గోదావరి జిల్లాలో జూన్ నెలకు సంబంధించి 2,42,300 మంది సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కోసం రు. 71 కోట్ల 92 లక్షలు మేర జూన్ 1వ తేదిన సామాజిక భద్రత పెన్షన్ల చెల్లింపుకు చర్యలు తీసుకోవడం జరుగుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా జూన్ 1 వ తేదీ శనివారం రోజున చెల్లింపులు జరిగేలా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతున్నట్లు తెలిపారు.దివ్యాంగులు, అనారోగ్య కారణాల రీత్యా బెడ్ రీడన్, సైనిక కుటుంబాల తదితర ప్రత్యేక కేటగిరి కింద గుర్తించిన 71,232 మందికి రూ.19 కోట్ల 57 లక్షల 41 వేలు వారికీ ఇంటి వద్దనే చెల్లింపు కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.మిగిలిన 1,71,068 మందికి రూ.52 కోట్ల 35 లక్షల 76 వేలను నేరుగా నగదు బదలీ (డిబిటీ) ద్వారా ఆయా పెన్షన్ దారుల బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. నేరుగా పెన్షన్ దారుల ఖాతాలో జమ చేసినా పెన్షన్ మొత్తం డిజిటల్ మోడ్, బ్యాంకు కలెక్షన్ సెంటర్, ఏ టి ఎమ్ ల ద్వారా నగదు ఉపసంహరణ చేసుకోవచ్చు అని పేర్కొన్నారు. బ్యాంకులకు వెళ్ళి నేరుగా డ్రా చేసుకునే అవకాశం ఉందని, ఆమేరకు బ్యాంకర్లు తగిన చర్యలు తీసుకోవాలని ఎల్ డి ఎమ్ ల ద్వారా సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు.ఎవ్వరూ పెన్షన్ల కోసం సచివాలయాలకు రావద్దని కలెక్టర్ తెలియ చేశారు. క్షేత్ర స్థాయిలో ఆమేరకు నగపాలక సంస్థ మునిసిపల్ కమిషనర్, మండల అభివృద్ధి అధికారులు, పురపాలక సంఘాల కమిషనర్లు, డివిజనల్ అభివృద్ధి అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలనీ ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.ఎవ్వరూ పెన్షన్ల కోసం సచివాలయాలకి రావద్దని కలెక్టర్ తెలియ చేశారు. ఈ మేరకు సామాజిక భద్రత పెన్షన్లరులు వార్డులో, పంచాయతీల పరిధిలో ప్రచారం కోసం “దండోరా”వేయించాలి అని స్పష్టం చేశారు.

## నాగసాయి ప్రసాద్ పదవీ విరమణ సత్కార సభ

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**




యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ రాజమండ్రి, డివిజనల్ ఆఫీస్, మేనేజర్ శ్రీ నాగ సాయి ప్రసాద్ పదవీ విరమణ సందర్భంగా శుక్రవారం అభినందన సత్కార సభ నిర్వహించారు.అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పెద్దాడ సాధు సుందర్ సింగ్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎస్కె షెజాజుద్దీన్,అసిస్టెంట్. మేనేజర్ నాగిరెడ్డి శ్రీనివాసరావు,డిప్యూటీ మేనేజర్ లు ఎన్. సాయి బాబా, వై.విజయ్ కుమార్,అలాగే ఎల్. వెంకటేస్,బి.సురేష్, జగదీష్, జి.వి.ఎస్.లక్ష్మి,వీర రాఘవమ్మ, ఇతర యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ రిటైర్డ్ ఉద్యోగులు హాజరయ్యారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ శ్రీ నాగసాయి ప్రసాద్ అంకితభావంతో సేవలు అందించారని ప్రశంసించారు. ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకుని ఉద్యోగులు పనిచేస్తే, ప్రజలకు సక్రమంగా సేవలు అందుతాయని అన్నారు. ఈసందర్భంగా శ్రీ నాగసాయి ప్రసాద్ దంపతులను ఘనంగా సత్కరించి, జ్ఞాపిక అందజేశారు.




## ఈ ఆహారాలను వండిన మరుసటి రోజుకు పోషకాలు మరింత పెరుగుతాయ్..!




ఆహారాన్ని వండిన తరువాత గంట, రెండు గంటలలో తినడం ఆరోగ్యానికి మంచిదని అంటుంటారు. దీనికి తగినట్టే చాలామంది వేడి వేడి ఆహారం తీసుకోవాలని చెబుతుంటారు.ఆహారం వండిన తరువాత కాలం గడిచేకొద్దీ అందులో పోషకాలు మెల్లిగా తగ్గుతాయి. అయితే విచిత్రంగా కొన్ని ఆహారాలలో మాత్రం వండిన తరువాత కాలం గడిచేకొద్దీ పోషకాలు పెరుగుతాయి. వండిన మరుసటి రోజుకు పోషకాలు పెరిగే ఆహారాలేంటో తెలుసుకుంటే..అన్నం..అన్నాన్ని వండిన మరుసటి రోజుకు పోషకాలు పెరుగుతాయి. నిరోధక కార్బోహైడ్రేట్లు ఏర్పడతాయి. ఇది గట్ ఆరోగ్యానికి ప్రయోజనకరంగా ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రించడంలో సహాయపడుతుంది.చిక్కుళ్లు..నానబెట్టి ఉడికించిన చిక్కుళ్లు రాత్రిమొత్తం అలాగే ఉంచడం వల్ల వాటిలో యాంటీన్యూట్రియెంట్లు తగ్గుతాయి. ప్రోటీన్లు, ఖనిజాల లభ్యత పెరుగుతుంది.కిమ్చి..కిమ్చి అనేది మన ఊరగాయ లాంటిది. దీన్ని రాత్రిపూట తయారుచేసి ఉంచితే ప్రోబయోటిక్ లను అభివృద్ధి చేస్తుంది. జీర్ణవ్యవస్థకు, గట్ ఆరోగ్యానికి మంచిది.రొట్టెలు..రొట్టెలు రాత్రిపూట చేసి మరుసటి రోజు తినడం ఆరోగ్యానకి చాలా మంచిది. ఇది శరీరానికి విటమిన్లు, ఖనిజాలు సులభంగా గ్రహించేలా చేస్తుంది.(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు అందించడం జరుగుతుంది. ఏదైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించండి.)

### హార్మోన్ల అసమతుల్యతకు షుగర్‌తో చెక్



మహిళల ఆరోగ్యంపై చక్కెర తీవ్ర ప్రభావం చూపుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. రోజూ స్వీట్స్ ఎక్కువగా తిన్నా.. కాఫీ, టీలు ఎక్కువసార్లు తాగినా..అవి హార్మోన్ల అసమతుల్యతకు దారితీస్తాయని వైద్యులు చెబుతున్నారు. మోతాదుకు మించి షుగర్‌ని తీసుకోవడం వల్ల మెదడు పనితీరులో మార్పులు సంభవిస్తాయి. దీంతో మానసిక ఆరోగ్యం మెరుగ్గా ఉండదు. అధిక ఒత్తిడికి, ఆందోళనలకు గురవుతారు. వెంటవెంటనే వారి మూడ్ మారిపోతుంటుంది. మరి హార్మోన్ల సమతుల్యతకు ఏం చేయాలి? ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకుందామా..!

# ఆంధ్రప్రదేశ్ లో మ్యాజిక్ ఫిగర్ పైనే ఆశలు ...!

### కేంద్రం మ్యాజిక్ ఫిగర్ 272
### ఆంధ్రా మ్యాజిక్ ఫిగర్ 88
### పార్టీల బలాలు, బలహీనతలే గీటురాయి

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ బీ**

2024 సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మొత్తం 26 జిల్లాలోని 175 శాసనసభ నియోజకవర్గ స్థానాలకు పోటీచేసిన 2,387 మంది ఎమ్మెల్యే అభ్యర్థులు, 25 లోక్ సభా స్థానాలకు పోటీ చేసిన 454 మంది ఎంపీ అభ్యర్థులు వెరశి 2,841 మంది అభ్యర్థుల ప్రజాప్రతినిధ్య భవిష్యత్తు జూన్ 4 న తేలిపోనుంది. ఈ రాజకీయ నేతల తల (విధి) రాతను నిర్ణయించడానికి రాష్ట్రంలోని 26 జిల్లాల్లోని 15,004 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో 4,14,01,887 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 2,10,58,615 మహిళా ఓటర్లు, 2,03,39,851 మంది పురుష ఓటర్లు, 3,421 మంది మూడో లింగం ఓటర్లు ఉన్నారు. పురుషులు కన్న మహిళా ఓటర్లు 7,18,764 మంది అధికంగా ఉన్నారు. వీరు అందరి కోసం 175 శాసనసభా నియోజకవర్గాల వ్యాప్తంగా 46,389 ఓట్ల కేంద్రాలను ఏర్పాటు చేశారు. రాష్ట్రం మొత్తం మీద మంది 81% మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. వరుసగా ఆరు దఫాల పాటు ఎన్నికల్లో విజయాన్ని వరుసగా మూడు దశాబ్దాల కాలంపాటు ఈ రాష్ట్రాన్ని ఏకఛత్రాధిపత్యంగా ఏలాలని దీర్ఘకాలిక లక్ష్యంతో ఉన్న అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వై నాట్ 175 అంటూ 175 కి 175 స్థానాలూ గెలుస్తామని, మళ్ళీ తిరిగి ప్రభుత్వాన్ని ఖచ్చితంగా నిర్మిస్తామని ప్రకటించింది. ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ మాత్రం 130 స్థానాలకి పైగా



గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. వైకాపా మాట రాష్ట్ర ప్రజానీకానికి మాత్రం కాస్త అతిశయోక్తిగా కనిపిస్తోంది. ఇక తెలుగు దేశం పార్టీ మాట ఏదో కాస్త వాస్తవానికి దగ్గరగా ఉన్నట్టు కనిపించినా ఎన్నికల ఫలితాలు మాత్రం ఈ మాటలకు భిన్నంగా ఉంటాయని రాష్ట్ర ప్రజలు విశ్వసిస్తున్నారు. పార్టీలు భావిస్తూ ఉన్నట్టు ఈ సారి ఎన్నికల్లో ఏ పార్టీకి కూడా అత్యధిక ఎమ్మెల్యే స్థానాలు లభించే పరిస్థితి ఉండదని రాష్ట్ర ప్రజలు కుండ బద్దలు కొట్టి చెబుతున్నారు. ఈ దఫా ఏ పార్టీ ఐనా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే 50 : 50 అవకాశాలు మాత్రమే ఉన్నాయి అంటున్నారు. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే మేజిక్ ఫిగర్ పైనే ఈ పార్టీలు అంతర్గతంగా ఆశలు పెట్టుకున్నాయి అంటున్నారు. రాజకీయ పరిస్థితులు, సమీకరణలు చూస్తుంటే ఏ పార్టీ అయినా మ్యాజిక్ ఫిగర్ పైనే ఆధారపడక తప్పదు అంటున్నారు. రాష్ట్రంలోని 175 ఎమ్మెల్యే స్థానాలకూ గానూ మేజిక్ ఫిగర్ గా ఉన్న 88 స్థానాలు ఆపై లభించే ఐదో పదో అదనపు స్థానాలతోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు అవకాశం ఉంటుందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ సారి ఎన్నికల్లో పార్టీల ప్రలోభాలు ఓటర్లపై పెద్దగా ప్రభావం చూపలేదని, ప్రతీ ఒక్క ఓటరూ చైతన్యం కావడానికి సామాజిక మాధ్యమాల ప్రచారం మాత్రం బాగా ఉపకరించిందని, అందువల్ల ఓటర్లు తాము ఏ పార్టీకి, ఏ అభ్యర్థికి ఓటేయాలో, క్రాస్ ఓటింగ్ వేయాలో పార్టీల ప్రలోభాలకు ముందే ఓటర్లు నిర్ణయించు కున్నారు అంటూన్నారు. అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈ ఐదేళ్ళలోనూ చేసిన అభివృద్ధి, సంక్షేమం, 2019 ఎన్నికల మేనిఫెస్టో అంశాలను యధాతథంగా ఉంచుతూ వాటికి అదనంగా జోడించిన కొత్త హామీలతో కూడిన తాజా మేనిఫెస్టోను బట్టే ఆ పార్టీకి ఓట్లు పడి ఉంటాయనీ, అలాగే ఆ పార్టీ అనుసరించిన లోపభూయిష్ట వైఖరి దానికి శాపంగా మారి అది ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీకి కలసి వచ్చే అంశం ఒక ఎత్తు ఐతే ముప్పార్టీల కూటమి బలం అదనమని, ఈ బలాలు, బలహీనతలే ఏ పార్టీనైనా అందలం ఎక్కిస్తాయని చెబుతున్నారు.

# రాత్రి సమయంలో మీరు చేసే ఈ 5 తప్పులే బరువు పెరగడానికి అసలు కారణం..




ఈ మధ్యకాలంలో అతిబరువుతో ఎక్కువ మంది బాధపడుతున్నారు. వెయిట్ లాస్ అవ్వడం అంత సులభం కాదు. అయితే, మనం బరువు పెరగకుండా ఉండడానికి కొన్ని చర్యలు తీసుకోవాలి.మంచి డైట్, లైఫ్ స్టైల్, నిద్ర లేమి ఇవన్నీ బరువు పెరగడానికి అసలైన కారణాలు. బ్రేక్ఫాస్ట్ సమయం నుంచి రాత్రి భోజనం కొరకు మీరు తీసుకునే ఆహారం కూడా కీలక పాత్ర పోషిస్తుంది. మన జీవితంలో రాత్రి భోజనం ఎంతో ముఖ్యం అయితే, తీసుకునే ఆహారం కూడా అంతే ముఖ్యం. ముఖ్యంగా మీరు రాత్రి సమయంలో కొన్ని ఆహారాలకు దూరంగా ఉండాలి. దీనివల్ల బరువు విపరీతంగా పెరిగిపోతారు. రాత్రి సమయంలో జీర్ణ వ్యవస్థ మందగిస్తుంది. అందుకే హెవీ మీల్స్ తినకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఎక్కువ మొత్తంలో ఒకేసారి తీసుకోకుండా కొద్ది మొత్తంలో ఎక్కువసార్లు తీసుకోవడం అలవాటు చేసుకోవాలి. అయితే రాత్రి పడుకునే ముందు ఎలాంటి పనులకు దూరంగా ఉండాలో తెలుసుకుందాం.భోజనం స్కిప్ చేయడం..కొంతమంది రాత్రి సమయంలో భోజనం తినకుండా అలాగే పడుకుంటారు. అయితే ఇలా చేయడం వల్ల కూడా బాడీ మెటమాలిజం రేటు పై ప్రభావం పడుతుంది. ఆరోగ్య సమస్యలు వస్తాయి. మీరు భోజనం చేయకుంటా ఉండే బదులు సమతుల ఆహారం తీసుకోవడానికి ప్రాధాన్యత ఇవ్వండి. బరువు తగ్గడానికి రాత్రి సమయంలో భోజనం తినకుండా ఉంటే ఇది ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది.ఇదీ చదవండి:చల్ల చల్లని చందనం ఫేస్ ప్యాక్.. చంద్రబింబం లాంటి గ్లోయింగ్..భోజనం రాత్రి సమయంలో ఎక్కువ మొత్తంలో తింటారు. అది కూడా లేట్ నైట్ తినడం వల్ల ఇది ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. ఆరోగ్యకరమైన ఆహారం బరువు పెరగకుండా ఉంటారు. నిద్ర సమస్యలు కూడా రాకుండా ాయి.కార్బోహైడ్రేట్స్ కూడా ఒక సమతుల ఆహారంలో ఒక భాగం అయితే కార్బోహైడ్రేట్స్ ఎక్కువ మోతాదులో ఉండే ఆహారాలు రాత్రి సమయంలో తీసుకోకూడదు.ఈ ఆహారాలు బరువు పెరగడానికి కారణం అవుతాయి. సమతుల ఆహారం ఉండే కూరగాయలు వంటి ఆహారాలు మీ డిన్నర్లల్లో చేర్చుకోండి.ఇదీ చదవండి:కొబ్బరినూనెలో ఈ ఒక్కటి కలిపి అప్లై చేయండి.. మీ జుట్టు వద్దన్నా పెరుగుతూనే ఉంటుంది..బరువు పెరగకుండా ఉండటానికి రాత్రి భోజనంలో ఫ్రైడ్ చేసిన ఆహారాలు తీసుకోకుండా దూరంగా ఉండాలి. అంతేకాదు ప్రాసెస్ చేసిన ఆహారాలు కూడా తీసుకోకూడదు. ఇది జీర్ణ ఆరోగ్యం పై ప్రభావం చూటమే కాదు, అనారోగ్య సమస్యలు వస్తాయి. ఎందుకంటే ఇందులో కొవ్వులు, ఉప్పు ఎక్కువ మోతాదులో ఉంటాయి. అంతేకాదు క్యాలరీలు కూడా ఉంటాయి. గ్రిల్ చేసిన వాటికంటే ఉడికించిన ఆహారాలు తీసుకోవడం మంచిది. ముఖ్యంగా ఈ సమయంలో ఇంట్లో చేసుకున్న ఆహారానికి ప్రాధాన్యత ఇవ్వండి. మీరు తీసుకునే ఆహారం ప్లేట్ కూడా చిన్నగా ఉండేలా చూసుకోవాలి. ఎక్కువ మోతాదులో ఒకేసారి తినడం వల్ల బరువు అతిగా పెరిగిపోతారు. చిన్న మొత్తంలో ఎక్కువ సార్లు తినడానికి ప్రాధాన్యత ఇవ్వండి.





## ఇంగ్లాండ్ నుంచి భారత్‌కు లక్ష కిలోల బంగారం.. ఎందుకు ?




1990వ దశకంలో మన దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంది. ఆ టైంలో బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ నుంచి అప్పులు తీసుకునేందుకు భారత్ పెద్దఎత్తున బంగారాన్ని తనఖా పెట్టింది.ఆనాడు తనఖా కోసం లండన్‌కు పంపిన భారత బంగారం నిల్వలలో దాదాపు 100 టన్నుల (లక్ష కిలోల) పసిడిని ఆర్‌బీఐ తిరిగి తీసుకొచ్చింది. రవాణా, నిల్వ సర్దుబాట్లలో భాగంగా భారత్ ఇంతమొత్తం బంగారాన్ని తీసుకొచ్చింది. ఈ బంగారాన్ని భారత్‌కు తీసుకొచ్చేందుకు తొలుత ఆర్థికశాఖ నుంచి ఆర్‌బీఐ కస్టమ్స్ సుంకం మినహాయింపు తీసుకుంది. సాధారణంగా అన్ని దిగుమతులపై వర్తించే ఐజీఎస్టీ మాత్రం తప్పలేదు. తద్వారా వచ్చే ఆదాయాన్ని రాష్ట్ర ప్రభుత్వాలతో కూడా పంచుకోవాల్సి ఉండటమే దీనికి కారణం.ఇంత పెద్ద మొత్తంలో బంగారాన్ని భారత్‌కు తరలించేందుకు ప్రత్యేక విమానాన్ని ఉపయోగించారు. పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేశారు. తాజా తరలింపుతో ఆర్‌బీఐ నిర్వహణ వ్యయాలు స్వల్ప స్థాయిలో తగ్గుతాయి. ఇప్పటి వరకు బంగారం నిల్వ చేసినందుకు బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్‌కు చెల్లిస్తూ వచ్చిన రుసుము ఇకపై చెల్లించనక్కరలేదు. మన దేశంలోని ముంబై మింట్ రోడ్డు, నాగ్‌పుర్‌లోని ఆర్‌బీఐ పాత కార్యాలయాల్లో ప్రభుత్వ బంగారాన్ని నిల్వ చేస్తుంటారు. గత కొన్నేళ్లుగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పెద్దఎత్తున బంగారాన్ని కొంటోంది. మరోవైపు విదేశాల్లోని మన బంగారం నిల్వలు గణనీయంగా పెరిగాయి. దీంతో కొంత మొత్తాన్ని భారత్‌కు తిరిగి తీసుకురావాలని ఆర్‌బీఐ నిర్ణయించింది. 2024 మార్చి చివరి నాటికి ఆర్‌బీఐ వద్ద 822.1 టన్నుల బంగారం నిల్వ ఉంది. దీంట్లో 413.8 టన్నుల బంగారాన్ని ఇతర దేశాల్లో నిల్వ చేసి ఉంచింది.


# ఫోన్‌పే వాడే వారికి ఈజీగా లోన్! ఇక ఎవ్వరిని అప్పు అడగాల్సిన పని లేదు!

ప్రస్తుతం అంతా డిజిటల్ పేమెంట్స్ చేసేందుకే మొగ్గుచూపుతున్నారు. డిజిటల్ పేమెంట్స్ యాప్స్ అందుబాటులోకి వచ్చాక చెల్లింపుల విధానం ఈజీ అయిపోయింది.చేతిలో నగదు లేకున్నా సరే ఆన్ లైన్ పేమెంట్స్ చేయొచ్చు. దాదాపు స్మార్ట్ ఫోన్ ఉన్న ప్రతిఒక్కరు గూగుల్ పే, ఫోన్ పే వంటి చెల్లింపు యాప్స్ ని వినియోగిస్తున్నారు. అయితే ఈ యాప్స్ ద్వారా ట్రాన్సాక్షన్స్ మాత్రమే కాదు.. మీ తక్షణ ఆర్థిక అవసరాలను తీర్చుకునేందుకు లోన్ కూడా పొందొచ్చు. మీరు ఫోన్ పే వాడుతున్నట్లైతే మీకు గుడ్ న్యూస్. ఇప్పుడు ఫోన్ పే పలు రకాల లోన్స్ ను అందిస్తోంది. నిమిషాల వ్యవధిలోనే రుణం పొందొచ్చు. అప్పు కోసం ఎవరి వద్దకో వెళ్లాల్సిన పనిలేదు.
ప్రముఖ డిజిటల్ పేమెంట్స్ యాప్ ఫోన్ పే తన యూజర్ల కోసం లోన్స్ అందించేందుకు రెడీ అయ్యింది. బంగారం నుంచి కారు, బైక్ కొనుగోలు వరకు రుణాలు పొందొచ్చు. ఫోన్ పే ఈ కొత్త సర్వీసులను యూజర్ల కోసం అందుబాటులోకి తీసుకొచ్చింది. అయితే ఇది వరకు ఫోన్ పే ద్వారా పర్సనల్ లోన్స్ ను పొందే సౌలభ్యం ఉండేది. ఈ లోన్స్ ను ఇతర లెండింగ్ సంస్థలతో కలిసి అందించేది. ఇకపై ఫోన్‌పే ద్వారా ఇతర రుణాలు కూడా పొందొచ్చు. మ్యూచువల్ ఫండ్స్‌పై లోన్స్ తీసుకోవచ్చు. ఇంకా గోల్డ్ లోన్స్, బైక్ లోన్స్, కారు లోన్స్, హోమ్ లోన్స్ వంటివి తీసుకోవచ్చు. ప్రాపర్టీ మీద కూడా రుణాలు లభిస్తాయి. ఎడ్యుకేషన్ లోన్స్ కూడా పొందొచ్చు.
యూజర్లకు లోన్స్ అందించేందుకు ఫోన్‌పే పలు లెండింగ్ సంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. బ్యాంకులు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు, ఫిన్‌టెక్ సంస్థలు ఇందులో ఉన్నాయి. టాటా క్యాపిటల్, ఎల్అండ్‌టీ ఫైనాన్స్, హీరో ఫిన్‌కార్ప్, ముత్తూట్ ఫిన్‌కార్ప్, డీఎంఐ హౌసింగ్ ఫైనాన్స్, హోమ్ ఫస్ట్ ఫైనాన్స్, రూపే, వోల్ట్ మనీ, గ్రేడ్ రైట్ వంటి పలు సంస్థలతో ఫోన్‌పే ఒప్పందం కుదుర్చుకుంది. ఆన్ లైన్ లోనే ఈజీగా లోన్ పొందొచ్చు. ఫోన్ పే యూజర్లు నిమిషాల్లోనే రూ. 5 లక్షల వరకు సులభంగా లోన్ పొందొచ్చు. ఫోన్ పే రూల్స్ ప్రకారం అర్హులైన యూజర్లకు లోన్స్ అందించనుంది.



# ఏసీ VS కూలర్.. రోజూ 12 గంటలు ఆన్ లో ఉంటే కరెంట్ బిల్లు ఎంత వస్తుందో తెలుసా?

వేసవి తాపం పెరుగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో జనం ఏసీ, కూలర్‌లను ఆశ్రయిస్తున్నారు. మండే వేడి నుంచి ఉపశమనం పొందేందుకు.. ఏసీ పెట్టుకోవాలా లేక ఐరన్ కూలర్ కొనాలా?..ఏది తక్కువ విద్యుత్తును వినియోగించి కరెంట్ బిల్లు తగ్గిస్తుంది అనే ప్రశ్న చాలామంది మదిలో ఉంటుంది.ఈ ప్రశ్నకు ఇప్పుడు సమాధానం చూద్దాం.కూలర్ రోజుకు ఎంత విద్యుత్ వినియోగిస్తుంది?మీ దగ్గర పాత ఐరన్ కూలర్ ఉందనుకుందాం. ఎలక్ట్రీషియన్ ప్రకారం, ఈ కూలర్ గంటకు 400 వాట్ల వరకు విద్యుత్తును వినియోగిస్తుంది. ఇలా రోజుకు 12 గంటల పాటు కూలర్ రన్ అయితే 4800 వాట్ల విద్యుత్ ఖర్చవుతుంది. 1000 వాట్..ఒక యూనిట్ అయితే, మీ కూలర్ ప్రతిరోజూ 4.8 యూనిట్ల విద్యుత్ (సగటు 5 యూనిట్లు) వినియోగిస్తుంది. నెలలో మొత్తం విద్యుత్ వినియోగం 150 యూనిట్లు.ఏసీలో ఎంత విద్యుత్తు ఖర్చు అవుతుంది?ఫైవ్ స్టార్ రేటింగ్‌ని కలిగి ఉన్న 1.5 టన్నుల %ూజ% ప్రతి గంటకు దాదాపు 840 వాట్ల విద్యుత్తును వినియోగించుకుంటుంది. రోజూ 12 గంటల పాటు ఏసీ ఆన్ లో ఉంటే.. 10,080 వాట్ల విద్యుత్ ఖర్చవుతుంది. అంటే మీ రోజువారీ విద్యుత్ వినియోగం దాదాపు 10 యూనిట్లు ఉంటుంది. కూలర్‌తో పోలిస్తే ఈ ఏసీ రెండింతలు విద్యుత్‌ను వినియోగిస్తుంది. ఈ విధంగా చూస్తే ఒక నెలలో మొత్తం విద్యుత్ వినియోగం దాదాపు 300 యూనిట్ల వరకు ఉంటుంది.నెలవారీ బిల్లులో తేడా ఏమిటి?రెండింటి ధరను పోల్చడానికి యూనిట్ విద్యుత్ ధర 7 రూపాయలుగా అనుకున్నాం. ఈ విధంగా కూలర్‌ను ద్వారా మీ విద్యుత్ బిల్లు నెలకు రూ.1,050 అవుతుంది. కాగా, మనం ఏసీ గురించి మాట్లాడినట్లయితే, దాని బిల్లు ప్రతి నెలా దాదాపు రూ.2,100 అవుతుంది. ఈ విధంగా ఏసీతో పోలిస్తే కూలర్ ద్వారా ప్రతి నెలా రూ.1050 విద్యుత్ బిల్లుల్లో ఆదా చేసుకోవచ్చు.



సినీ వాయిస్ CINEMA

# కొత్త ప్రయత్నంగా 'సత్యభామ' చేశా : కాజల్

'గతంలోనే నాకు లేడీ ఓరియంటెడ్ మూవీస్‌కి ఛాన్స్ వచ్చింది. కానీ ఈ తరహా సినిమాలు చేసే ఆత్మవిశ్వాసం నాలో ఉన్నప్పుడే ఒప్పుకోవాలనుకున్నాను. ఇప్పుడు కాన్ఫిడెంట్‌గా 'సత్యభామ' చేశాను. లేడీ ఓరియంటెడ్ మూవీస్ చేస్తున్నప్పుడు నాపై ఒత్తిడి ఉందనుకోను. బాధ్యతగా తీసుకుంటాను. ఫుల్ లెంగ్త్ యాక్షన్ మూవీ చేయాలని ఎప్పట్నుంచో అనుకుంటున్నాను. అది 'సత్యభామ'తో నెరవేరింది' అని కాజల్ అగర్వాల్ అన్నారు. ఆమె టైటిల్ రోల్‌లో నటించిన క్రైమ్ థ్రిల్లర్ మూవీ 'సత్యభామ'. ఈ చిత్రంలో ఓ కీలక పాత్రలో నవీన్‌చంద్ర నటించారు. 'మేజర్' చిత్రదర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరించి, స్క్రీన్‌ప్లే అందించారు. సుమన్ చిక్కాలను దర్శకుడిగా పరిచయం చేస్తూ బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మించిన ఈ చిత్రం ఈనెల 7న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 'సత్యభామ' సినిమాతో ఓ కొత్త ప్రయత్నం చేశాను. ఫస్ట్ టైమ్ నా కెరీర్‌లో భారీ స్టంట్స్ చేసిన సినిమా ఇది. వాటి కోసం చాలా కష్టపడ్డాను. క్రిమినల్స్ గేమింగ్, వర్చ్యువల్ రియాలిటీ వంటి టెక్నాలజీ ద్వారా పోలీసులు నేరాలను ఎలా పరిష్కరిస్తారో ఓ పోలీస్ అధికారిని అడిగి తెలుసుకున్నాను. ఆ విషయాలు ఈ సినిమాలో ఉన్నాయి' అని వివరించారు.



## సినీనటుడు కృష్ణకు ఘన నివాళి



సినీనటుడు ఘట్టమనేని కృష్ణ జయంతిని హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి కుమారుడు మహేష్‌బాబు, ఆయన కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తన తండ్రిని తలచుకుంటూ మహేష్‌బాబు ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. 'పుట్టినరోజు శుభాకాంక్షలు నాన్న. మిమ్మల్ని ప్రతి క్షణం మిస్ అవుతున్నాను. నా ప్రతి జ్ఞాపకంలోనూ మీరు ఎప్పటికీ జీవించే ఉంటారు' అంటూ కృష్ణ యంగ్ లుక్‌లో ఉన్నప్పటి ఫొటోను మహేష్‌బాబు పంచుకున్నారు. హీరో సుధీర్ బాబు పోస్ట్ పెట్టారు. అశోక్ గల్లా కథానాయకుడిగా రూపొందుతోన్న చిత్రం 'దేవకీ నందన వాసుదేవ'. ఈ సినిమాలోని రెండో పాటను కృష్ణ జయంతి సందర్భంగా విడుదల చేశారు. 'జై బోలో కృష్ణ' అంటూ సాగే ఈ పాటను ఆయనకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ రాజా వాసిరెడ్డి భూపాల్ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి జె.వి.మోహన్ గౌడ్, జాయింట్ సెక్రటరీ జంగా చైతన్య, పులి రమణారెడ్డి, కన్నెగంటి రవీంద్రనాథ్ ఠాగూర్ బాబు తదితరులు నివాళులర్పించారు.

## బుచ్చిబాబుకు పితృవియోగం



టాలీవుడ్ దర్శకుడు బుచ్చిబాబు సానా తండ్రి పెదకాపు అనారోగ్యంతో శుక్రవారం కన్నుమూశారు. ఆయన మరణంతో బుచ్చిబాబు కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. పెదకాపు మృతి పట్ల పలువురు సెలబ్రిటీలు సంతాపం వ్యక్తం చేశారు. దర్శకుడు సుకుమార్‌కు బుచ్చిబాబు శిష్యుడు. ఆయన దర్శకత్వం వహించిన తొలి సినిమా ఉప్పెన. ప్రస్తుతం రామ్‌చరణ్‌తో ఓ సినిమా చేస్తున్నారు. ఇందులో జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఆర్‌సి16 అనే వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి ఎఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు.

# మోహన్‌లాల్ కుమారుడు నటించిన హిట్ సినిమా ఓటీటీలోకి.. స్ట్రీమింగ్ ఎక్కడంటే?!

: ఇటీవల మలయాళ చిత్రాలు తెలుగులోనూ సూపర్‌డూపర్ హిట్ కొడుతున్నాయి. వాటిల్లో ప్రేమలు, మంజుమ్మెల్ బార్స్, భ్రమయుగం, ఆవేశం, ఆడుజీవితం, అన్వేషిప్పిన్ కండెతుమ్ వంటి చిత్రాలు ఉన్నాయి. ఈ సినిమాలతోపాటు మరో సినిమా కూడా టాలీవుడ్‌లో హిట్ కొట్టేందుకు సిద్ధమైంది. తాజాగా ప్రముఖ మలయాళ నటుడు మోహన్‌లాల్ కుమారుడు ప్రణవ్ మోహన్‌లాల్ నటించిన తాజా చిత్రం 'వర్షంగల్కు శేషం' భారీ హిట్ కొట్టింది. మలయాళంలో హిట్ కొట్టిన ఈ చిత్రం ఇద్దరు స్నేహితుల చుట్టూ కథ తిరుగుతుంది. ఈ కథలో ఒకరు డైరెక్టర్ కావాలని ప్రయత్నిస్తే.. మరొకరు సంగీత దర్శకుడు కావాలని ప్రయత్నిస్తారు. వీరిద్దరి మధ్య జరిగిన సంఘర్షణ ఆకట్టుకుంటుంది. ఈ సినిమా తెలుగు ప్రేక్షకులకు అందుబాటులోకి రానుంది. జూన్ 7వ తేదీన సోనీలివ్ ఓటీటీ వేదికగా ఈ చిత్రం స్ట్రీమింగ్ కానుంది. ఈ నేపథ్యంలో ఈ చిత్ర ట్రైలర్‌ని కూడా సోనిలివ్ విడుదల చేసింది.కాగా, ఈ చిత్రం మలయాళంతోపాటు తెలుగు, హిందీ, తమిళం, కన్నడ భాషల్లో కూడా విడుదల అవుతుందని మూవీ మేకర్స్ ప్రకటించారు. కేవలం 7 కోట్ల రూపాయలతో తెరక్కించిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద 80 కోట్ల రూపాయల్ని వసూలు చేసి రికార్డు క్రియేట్ చేసింది.




క్రీడా వాయిస్

## టి20 సిరీస్ ఇంగ్లండ్‌దే!



పాకిస్తాన్‌పై ఏడు వికెట్ల తేడాతో గెలుపు

లండన్: టి20 ప్రపంచకప్‌కు ముందు పాకిస్తాన్‌తో జరిగిన చివరి మ్యాచ్‌లో ఇంగ్లండ్ జట్టు ఘన విజయం సాధించింది. మూడు టి20ల సిరీస్‌లో భాగంగా రెండో మ్యాచ్ వర్షం కారణంగా రద్దు కాగా.. మూడో, చివరి టి20లో ఇంగ్లండ్ జట్టు ఏడు వికెట్ల తేడాతో పాకిస్తాన్‌పై గెలిచి సిరీస్‌ను 20తో చేజిక్కించుకుంది. గురువారం రాత్రి లండన్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో తొలిగా బ్యాటింగ్‌కు దిగిన పాకిస్తాన్ జట్టు 19.5ఓవర్లలో 157పరుగులకు ఆలౌటైంది. ఉస్మాన్ ఖాన్(38), బాబర్(36), రిజ్వాన్(23) బ్యాటింగ్‌లో రాణించారు. ఇంగ్లండ్ బౌలర్లు ఆదిల్ రషీద్, లివింగ్‌స్టోన్, మార్క్ వుడ్‌లకు రెండేసి, ఆర్చర్, జోర్డాన్, మొయిన్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. ఆ లక్ష్యాన్ని ఇంగ్లండ్ 15.3ఓవర్లలో 3వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఫిలిప్ సాల్ట్(45), బట్లర్(39), జాక్స్(20), బెయిర్‌స్టో(28నాటౌట్) బ్యాటింగ్‌లో రాణించారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ ఆదిల్ రషీద్‌కు, సిరీస్ బట్లర్‌కు దక్కాయి.

## బాక్సర్ నిషాంత్‌కు ఒలింపిక్ బెర్త్



భారత యువ బాక్సర్ నిషాంత్ దేవ్ పారిస్ ఒలింపిక్స్ బెర్తు సాధించాడు. శుక్రవారం జరిగిన ప్రపంచ బాక్సింగ్ క్వాలిఫయర్స్‌లో నిషాంత్ తన పంచ్ పవర్ చూపించాడు. టోర్నీ ఆసాంతం ఇరగదీసిన నిషాంత్ క్వార్టర్ ఫైనల్లో మొల్డోవా బాక్సర్ వెసిలే సెబటరీకి ముచ్చెమటలు పట్టించాడు. పవర్‌ఫుల్ పంచ్‌లతో నిశాంత్ 5-0 పాయింట్ల తేడాతో ప్రత్యర్థిని చిత్తుగా ఓడించి సెమీస్‌కు దూసుకెళ్లాడు. తద్వారా ఒలింపిక్స్ బెర్తు ఖాయం చేసుకున్నాడు. పారిస్ బెర్తు దక్కించుకున్న భారత నాలుగో బాక్సర్‌గా నిషాంత్. నిఖత్ జరీన్(50 కిలోలు), లొవ్లీనా బోర్గొహెన్(75 కిలోలు), ప్రీతి పవార్(54 కిలోలు) మహిళల విభాగంలో పారిస్ బెర్త్ దక్కించుకోగా.. ఏకైక పురుషుల బాక్సర్ నిషాంత్ దేవ్ మాత్రమే. ప్రపంచ చాంపియన్‌షిప్‌లో కాంస్య పతకంతో మెరిసిన నిశాంత్.. ఒలింపిక్స్‌లోనూ పతకం గెలవాలనే పట్టుదలతో ఉన్నాడు. జూలై ఒకటి నుంచి పారిస్ వేదికగా ఒలింపిక్స్ క్రీడలు ప్రారంభం కానున్నాయి.

# ప్రి క్వార్టర్స్‌కు కోకా గాఫ్



ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ

పారిస్: అమెరికా సంచలనం, 3వ ర్యాంకర్ కోకా గాఫ్ ప్రి క్వార్టర్‌ఫైనల్లోకి దూసుకెళ్లింది. శుక్రవారం జరిగిన మూడోరౌండ్ పోటీలో గాఫ్ 6-2, 6-4తో ఉక్రెయిన్‌కు చెందిన దయానాపై వరుససెట్లలో విజయం సాధించింది. ప్రి క్వార్టర్స్‌లో గాఫ్.. ఇటలీకి చెందిన 51వ ర్యాంకర్ ఎలిసెబెట్టాతో తలపడనుంది. ఎస్ట్రిమెస్కా ఈ మ్యాచ్‌లో అనవసర తప్పిదాలు చేయడంతో భారీ మూల్యం చెల్లించుకొని ఓటమిపాలైంది. ఇక రష్యాకు చెందిన 17వ సీడ్ సమసనోవా, 19వ సీడ్ అజరెంకా, 20వ సీడ్ పయెంచుకోవా మూడోరౌండ్‌లో ఓటమిపాలయ్యారు. సమసనోవా 6-7(4-7), 2-6తో కొక్లెటెర్రా(ఇటలీ), అజరెంకా 3-6, 6-3, 5-7తో ఆంద్రీవా(రష్యా) చేతిలో ఓటమిపాలయ్యారు. ఇక పయెంచుకోవా 4-6, 4-6తో బోగ్డాన్(రొమేనియా) చేతిలో పరాజయాన్ని చవిచూసింది. ముగిసిన రుబ్లేవ్ పోరాటం..రష్యాకు చెందిన 6వ సీడ్ రుబ్లేవ్ పోరాటం మూడోరౌండ్‌లోనే ముగిసింది. శుక్రవారం జరిగిన మూడోరౌండ్ పోటీలో రుబ్లేవ్ 6-7(6-8), 2-6, 4-6తో అమల్డి(ఇటలీ) చేతిలో ఓటమిపాలయ్యాడు. మరో పోటీలో 2వ సీడ్ సిన్నర్(ఇటలీ) 6-4, 6-4, 6-4తో కొటోవ్(రష్యా)ను చిత్తుచేయగా.. 28వ సీడ్ ఎట్కెఛెర్రీ 3-6, 6-7(8-10), 6-0, 5-0 ఆధిక్యంలో ఉండగా స్థానిక ఆటగాడు రిండెర్కనెచ్ గాయంతో నిష్క్రమించాడు. బాలాజీ జోడీ ముందుకు.. బాంబ్రీ జోడీ ఓటమి..పురుషుల డబుల్స్‌లో బాలాజీ జోడీ శుభారంభం చేయగా.. యుకీ బాంబ్రీ జోడీ పరాజయాన్ని చవిచూసింది. బాలాజీరెయాస్(మెక్సికో) జోడీ 6-3, 6-4తో స్టాక్టెర్(అమెరికా)-వెర్బీక్(నెదర్లాండ్స్) జోడీలను చిత్తుచేసి రెండోరౌండ్‌లోకు దూసుకెళ్లారు. ఇక యూకీ బాంబ్రీ జోడీ 3-6, 6-7(5-7)తో పీర్స్(ఆస్ట్రేలియా), షఫులిన్(రష్యా) చేతిలో పోరాడి ఓడారు.

# చరిత్ర సృష్టించిన త్రీసా, గాయత్రి



సింగపూర్ ఓపెన్ డబుల్స్ సెమీస్‌కుసింగపూర్: భారత మహిళల డబుల్స్ జోడీ త్రీసా జోలీ, గాయత్రి గోపీచంద్ చరిత్ర సృష్టించాడు. ఈ టోర్నమెంట్ చరిత్రలో సెమీస్‌కు చేరిన తొలి మహిళల జంటగా వీరు ఈ ఫీట్‌ను నెలకొల్పారు. శుక్రవారం జరిగిన క్వార్టర్ ఫైనల్లో త్రీసా, గాయత్రి ద్వయం హాంకాంగ్ జంటను చిత్తుచేసి సెమీస్‌కు చేరారు. చివరి పాయింట్ వరకు ఉత్కంఠ రేపిన మ్యాచ్‌లో హాంకాంగ్ జంటను త్రీసా-గాయత్రి చిత్తు చేశారు. హొరాహొరీగా సాగిన క్వార్టర్‌ఫైనల్లో త్రీస్సాగాయత్రి 18-21, 21-19, 24-22తో నెగ్గి బిడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ సూపర్750 ఈవెంట్‌లో తొలిసారి సెమీఫైనల్లో అడుగుపెట్టారు. శనివారం జరిగే సెమీఫైనల్లో త్రిసా, గాయత్రి జోడీకి బలమైన ప్రత్యర్థి ఎదురుకానుంది. జపాన్‌కు చెందిన నమి మత్సుయమ, చిహరు షిఫాతో తలపడనున్నారు. ఈ మ్యాచ్‌లో గనుక గెలిస్తే త్రీసా, గాయత్రి ఫైనల్‌కు చేరి కనీసం రజిత పతకం అందుకోనున్నారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

- భక్తి వాయిస్
- బిజినెస్ వాయిస్
- సినీ వాయిస్
- క్రైం వాయిస్
- హెల్త్ వాయిస్
- కిసాన్ వాయిస్
- విద్యా వాయిస్
- సక్సెస్ వాయిస్
- వనిత వాయిస్
- కిడ్స్ వాయిస్
- తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com